కర్నూలు | నంద్యాల
వార్త
22 సెప్టెంబర్ , 2024 ఆదివారం పేజీలు 4

# పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లు : ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి

కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:
పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లు కూటమి ప్రభుత్వం ఏరా ్పటు చేయడం జరిగిందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. శనివారం కల్లూరు పరిధిలోని రెండు అన్న క్యాంటీన్లను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ రూ.5లకే పేదల కడుపు నింపే బృహత్తర కార్యక్రమానికి ఎన్డీయే ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందించడం జరుగుతుందని వీటి వల్ల పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగం అన్నారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు ఒక్కొక్క అన్న క్యాంటీన్‌ను దాదాపు రూ.10 లక్షలు వెచ్చించి నగరంలో 5 అన్నక్యాంటీన్లను ఆధునీకరణ చేపట్టినట్లు తెలిపారు. కల్లూరి



పరిధిలోని పరిమళనగర్, సెట్కూర్ కార్యాలయం వద్దనున్న రెండు క్యాంటీన్లను ప్రారంభించగా, సోమవారం ఉదయం కలెక్టరేట్ అవరణలో, పాతబస్టాండ్, కొండారెడ్డి బురుజు సమీపంలో ఉనన అన్న క్యాంటీన్లను మంత్రి టీజీ భరత్ ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఆరోగ్యధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, ఎస్ఈ వేణుగోపాల్, ఎంఈ శేషసాయి, డిఈ రాజశేఖర్, ఏఈలు దినేష్, ప్రవీణ్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి లడ్డు ప్రసాదాన్ని కాసులకు కక్కుర్తిపడి కల్తీచేయించిన జగన్

**- టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి**

కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:
ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి లడ్డు ప్రసాదాన్ని కాసులకు కక్కుర్తిపడి కల్తీచేయించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిపై సిబిఐ విచారణ జరిపించి ఇందుకు బాధ్యులైన వారందనికి జైలుకు పంపాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి తిక్కారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు వై నాగేశ్వర్‌యాదవ్, కే నాగేంద్రకుమార్, తుగ్గలి నాగేంద్ర, సత్రం రామకృష్ణుడులు ఆరోపించారు. శనివారం జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ పాలన చేతకాక వ్యవస్థలను నిర్వీర్యం చేసిన జగన్‌రెడ్డి గడిచిన ఐదు సంవత ్సరాల కాలంలో అవినీతి అక్రమాలు విచ్చలవిడిగా సాగించి కోట్లాది రూపాయలను దోచుకోవడం తప్ప ప్రజలకు చేసింది శూన్యమని ఇది చాలక సాక్షాత్తు తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామి ప్రసాదాల్లో కూడ కల్తీచేయించి సొమ్ముచేసుకున్నారని విమర్శించారు. తప్పుచేసిన జగన్‌మోహన్‌రెడ్డి తప్పుడు రాతలు ముందుపెట్టుకొని బోర్డు ఇచ్ ్చిన రిపోర్టే తప్పు అని బుకాయిస్తున్నారని, చంద్రబాబు హామిలను అమలుచేయక ప్రజలను మభ్యపెడుతున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. సైకో పాలనతో విసిగిపోయినందునే ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజాక్షేత్రంలోకి ప్రజాప్రతినిధులను ప్రతినిత ్యం పంపుతూ వారి బాగోలు తెలుసుకొని వారి ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తున్నందునే ప్రజలు వందరోజుల పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారని గుర్తుచేశారు.



# కేంద్ర పథకాలను జిల్లా అభివృద్ధికి.. వినియోగించుకోవాలి

**: జిల్లా దిశా సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జి. భరత్**

**: పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు సూచనలు : ఈ-క్రాప్‌పై పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి**

**: హాస్టళ్లలో సీట్లు పెంచాలన్న కోడుమూరు శాసనసభ్యులు దస్తగిరి**



కర్నూలు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :
కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లా అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జి. భరత్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు అధ్యక్షతన దిశా సమావేశాన్ని నిర్వహించారు.. సమావేశంలో జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై అధికారులతో సమీక్షించారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిశ్రమల శాఖలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మాదిరిగానే జిల్లాలో అన్ని శాఖల్లో అభివృద్ధి పనులు వేగంగా జరగాలని సూచించారు. అధికారులు జవాబుదారీ తనంతో పని చేయాలన్నారు.. అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పరం సమన్వయంతో పని చేయాలన్నారు.. తమిళనాడు రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించు కోవడంలో టాప్ లో ఉందని, అలాగే మనం కూడా వినియోగించుకోవాలని సూచించారు.. అవసరమయితే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు అవసరమైతే ఆ వివరాలు ఇవ్వాలని, నిధుల మంజూరుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు..ఎంపీలు,ఎమ్మెల్యేలు పలు ప్రభుత్వ పథకాలకు అమలుకు సంబంధించి ఇచ్చిన రిప్రెజెంటేషన్ లపై అధికారులు స్పందించి ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని మంత్రి సూచించారు.. జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాల పరిస్థితి గురించి స్టైండింగ్ రిపోర్ట్ పంపమని 2 నెలల కిందట చెప్పడం జరిగిందని, సంబంధిత నివేదికను వారం రోజుల లోపు పంపించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని మంత్రి ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగక ముందే భవనాలు బాగా లేని చోట మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు..

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ క్రాప్ డ్యామేజ్ ఇన్సూరెన్స్ పెండింగ్ ఏమైనా ఉన్నాయా.. బడ్జెట్ ఎప్పటి నుండి పెండింగ్ ఉందనే వివరాలు, ఎన్ని కేసులు పెండింగ్ లో ఉన్నాయనే వివరాలు నివేదిక రూపంలో ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.. ఆలూరులో ఎపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయుటకు 5 ఎకరాలు ఇస్తామని ఒక వ్యక్తి వచ్చారని, అందుకు సంబంధించి వెరిఫై చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు. పాఠశాల భవనాల స్థితిగతులను వెరిఫై చేసేందుకు పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి అధికారులను వినియోగించుకో వాలని కలెక్టర్ సూచించారు. మండలాల వారిగా ఎక్కడెక్కడ హాస్టల్స్, గురుకులం, కేజీబీవి లు అవసరం,, కొన్ని చోట్ల హాస్టల్స్ సీట్లు ఎక్కువ ఉన్నాయి, విద్యార్థులు లేరు, మరి కొన్ని చోట్ల విద్యార్థులు ఎక్కువ మంది ఉన్నారు, సీట్లు లేవు, ఈ విషయాలన్నీ పరిగణలోకి తీసుకుని ఆయా ప్రదేశాల్లో డిమాండ్ ఉన్నచోట్ల బిల్డింగ్ దొరికే చోట కేజీబీవీ లు, గురుకులం, హాస్టళ్లను ఏర్పాటు చేసేందుకు వారం లోపు ప్రతిపాదనలను తయారు చేయాలని బిసి వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, డిఈఓ, గురుకులం కో ఆర్డినేటర్ లను కలెక్టర్ ఆదేశించారు. ఐసిడిఎస్ కి సంబంధించి అద్దె గదులలో ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రాలను సీడీపీఓ లతో తనిఖీ చేయించి స్థితి గతులు బాగుగా లేని భవనాలను పాఠశాలల్లో అదనపు గదు లు ఉన్న చోట కు మార్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు మండలానికి 60 కోట్ల వరకు అభివృద్ధి పనులు శాంక్షన్ చేయడం జరిగిందని, అవసరమైన చోట డ్రైన్, అప్రోచ్ రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డ్వామా పిడి నీ కలెక్టర్ ఆదేశించారు.

## సమాజసేవకు కృషి చేయాలి

**- రాజ్యసభ మాజీ సబ్యులు టీజీ వెంకటేష్**

కర్నూలు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :
ప్రతి ఒక్కరూ సమాజసేవకు ఎంతో కొంత కృషి చేయాల్సిన అవసరం ఉందని టీజీ.వెంకటేష్ వివరించారు. నగరంలోని హోటల్ మౌర్య ఇన్ కాంప్లెక్స్ లో సహస్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సహస్ర చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు సాయి వర్మ, కృష్ణ కిషోర్, సుష్మ తో పాటు టీజీవి గ్రూపు సమస్యల హెచ్ఆర్ విభాగం హెడ్ ప్రహ్లాదశెట్టి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ చరిత్రలో ఎంతో గొప్ప వారుగా నిలిచినవారు చాలా చిన్నస్థాయి నుంచి స్వయంకృషితో ఎదిగిన వారే అన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. మనిషి జీవితంలో ఎదగాలంటే అదృష్టాన్ని మాత్రమే నమ్ముకోకూడదని దానికంటే ముందు మనం ఎదగాలన్న కృషి కూడా ఉండాలని ఆయన సూచించారు. జీవితంలో మనం చేసే కృషికి తోడు అదృష్టం తోడైతే మరింత ఉన్నత స్థాయికి చేరే అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. సహస్ర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కృష్ణ కిషోర్, సుష్మలను ఆయన అభినందించారు. ఒక సంస్థలో ఉద్యోగులుగా ఉంటూనే మిత్రుల సహకారంతో చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం సహస్ర చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి కృష్ణ కిషోర్ మాట్లాడుతూ తాము చేపట్టిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలియజేశారు. తాను చిన్నతనం నుంచి ఎంతో కష్టపడి ఈ స్థాయికి చేరుకున్నానని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలోనే తనకున్న పరిచయాలతో మిత్రుల సహకారంతో పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. తన మిత్రుల సహకారంతో వైద్య సేవ కార్యక్రమాలతో పాటు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.



## అబివృద్ధికి రెక్కలు తొడిగింది కూటమి ప్రభుత్వమే

**- రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్**



నంద్యాల, సెప్టెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి
రాష్ట్రంలో అభివృద్ధిఅనే పదానికి రెక్కలు తొడిగింది మా కూటమి ప్రభుత్వమేనని రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో బాగంగా రెండవ శనివారము మండల కేం ద్రమైన గోస్పాడు కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ అవ్వ తాతలకు పింఛను రూ 4000 అందించడము దివా ్యంగులకు రూ 6000 ఇవ్వడము నిరుద్యోగ యువతుకలు మెగా డియస్సిపై సంతకము చేయడము అనుకోకుండ ఖవచ్చిన వరదలు విజయవాడలో ముంచేత్తడంలో చంద్రబాబునాయుడు అప్పుడుల నిలిచి సహాయ సహకారాలు అందించి విజయం సాదించారని చెప్పారు. తీవ్ర విపత్కర పరిస్థితుల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడములో సఫలీకృతమయ్యామని చెప్పారు. మునిగిన ప్రతి ఇంటికి రూ 25000 వేల తక్షణ సహాయం అందించి వరద బాదితులకు ముఖ్యమంత్రి అపదా ్బంధవుడిలాగా నిలిచారని చెప్పారు. నెల నెల ఒకటివ తేదిన ఉద్యోగులకు వేతనాలు జమ చేయడము అమ్మలాగా లక్షల మందికి అనా ఌన క్యాంటిన్ ద్వారా అకలి తర్చడము ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేయడము దౌర్జన్యాలు అరాయకాలను నిలువరించి శాంతి భద్రతల పరిరోణ గంజాయి, రహిత సమాజ స్థాపన భూఅక్రమణలకు అడుక్కటట్ట వేసి శాంతి భద్రతల పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకోవడము జరిగిందనా ్నరు.

## అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి**

వెలుగోడు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:
రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం బోయరేవుల గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సర్పంచ్ పెద్ద స్వామన్న అధ్యక్షతన నిర్వహించారు. 100 రోజుల్లో ప్రభుత్వం ఉమ్మడి మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా పెన్షన్లను రూ.4 వేలకు పెంపు, మెగా డిఎస్సీ, గ్రామీణ అభివృద్ధికి పంచాయితీకి నిధులు, అన్నక్యాంటిన్ల ద్వారా పేదలకు రూ.5లకే భోజనం, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుచేసినట్లు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. పంచభూతాలను దోచేయడమే కాకుండా తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి ప్రసాదంలో జంతు కొవ్వుపదార్థాలు కలిసిన కల్తీ నెయ్యిని వాడి శ్రీవారి సొమ్మును దోచేయడంతో పాటు కోట్లాది హిందువుల మనోభావాలను నాటి వైసీపీ ప్రభుత్వం దెబ్బతీసిందన్నారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించారు. బోయరేవుల గ్రామంలో సిమెంటు రోడ్ల నిర్మాణానికి రూ.50 లక్షల మంజూరు చేశామని, ఇంటింటికి తాగునీటి, డ్రైనేజీ కాల్వల నిర్మాణాలు, అరు ్హలైన ప్రతి కుటుంబానికి సొంత ఇంటి స్థలం, పక్కా గృహాలు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే బుడ్డా అన్నారు. కార్య క్రమంలో ఎంపీడిఓ అమానుల్లా, ఏఓ పవన్ కుమార్, టిడిపి మండల అధ్యక్షులు అన్నారపు శేషిరెడ్డి, గ్రామ సర్పంచ్ పెద్ద సా ్వమన్న, స్థానిక నాయకులు సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నేను రాజకీయాలు చేస్తే తట్టుకోలేరు.. : ఎమ్మెల్యే గిత్త జయసూర్య

మిడుతూరు, సెప్టెంబర్21, ప్రభాతవార్త:
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోసం, పార్టీ కోసం, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి మండల శివానందరెడ్డికి చెడ్డపేరు తీసుకురాకూడదన్న ఉద్దేశ్యంతో ఎవరెన్ని రెచ్చగొట్టినా ప్రజలనమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ప్రజలకు సేవ చేసేందుకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటూ పని చేస్తానని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మండలంలోని తలముడిపి గ్రామంలో టీడీపీ నాయకుడు వంగాల శివరామిరెడ్డి అధ్యక్షతన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వాకం వల్ల ఏర్పడిన సంవత్సరం నుంచి బయటపడేందుకు ప్రజలు కూటమికి అధికారం చేపట్టారన్నారు. అలాగే వంద రోజులపై ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమంటే మెగా డీయస్సీ, అన్నా క్యాంటీన్‌లు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, విజయవాడ వరద బాధతులను ఆదుకోవడం వంటి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. గత





ప్రభుత్వం లాగాకుండా పూర్తి అయిన పెండింగ్ నిధులు మంజూరు చేశామని, అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. మద్యనిషేధం చేస్తామని చెప్పిన మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి మహిళల పుస్తెలు తెగిపోయేందుకు కారకుడు అయ్యాడన్నారు. ఈ పాపం ఊరికే పోదని, దీనికి కారకులైన వారందరూ అనుభవించాల్సింది అని అంటూ ఎమ్మెల్యే విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థాన వ్యవస్థను వైకాపా ప్రభుత్వం సర్వనాశనం చేసిందని, నాణ్యతలేని లడ్డును ప్రజలు అంటగట్టి మహాపాపం కూడగట్టుకున్నారన్నారు. అదేవిధంగా అలగనూరు రిజర్వాయర్‌ను చూస్తుటే చాలా బాధగా ఉందని, రెండు లేదా మూడు కోట్లలో పూర్తి కావాల్సిన రిజర్వాయర్ కట్ట మరమ్మతులు వైకాపా నిర్లక్ష్యం వల్ల ఇప్పుడు రూ.34 కోట్ల బడ్జెట్ కు చేరుకుందన్నారు. ఈ రిజర్వాయర్ మరమ్మతులు పూర్తి అయ్యి ఉంటే కడపకు సాగునీరు తాగునీరు అందేదని, ఇక్కడి నుంచిఅక్కడి దాకా రైతులకు కూడా సాగునీటి సౌకర్యం లభించేదన్నారు. చేతులారా మంచి అవకాశాలను నిర్వీర్యం చేసిన జగన్ అసమర్థుడు అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం నుంచి ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు తాగునీరు, సాగునీటి కోసం తరలించకపోతున్న ఈ నియోజకవర్గానికి ఎలాంటి నీటి సౌకర్యం కలగకపోవడం మన దురదృష్టమన్నారు. ఏదేమైనా అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పూర్తి అయ్యాయని, పనులు పూర్తి చేసే బాధ్యత మాదేనని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, వంగాల శివరామిరెడ్డి, మండ్ర సురేంద్రనాద రెడ్డి, రమణారెడ్డి, స్వామిరెడ్డి, సర్వోత్తమరెడ్డి, ఇద్దరేస్, మనోహర్‌రెడ్డి, నాగలూటి రవీంద్ర, నాగేంద్రుడు, పలచాని మహేశ్వరరెడ్డి, సీఐ సుబ్రహ్మణ్యం, ఎంపీడీఓ జీఎన్ఎస్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఈఓపీఆర్డఈ ఫక్రుద్దీన్, ఏపీఎం సుబ్బయ్య, వ్యవసాయ అధికారి పీరునాయక్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండలంలో ఎడతెరపి లేకుండా కురిసిన వర్షం

**- మండలంలోని పలు గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలు..పొంగి పొర్లిన వాగులు,వంకలు...**

**- రామళ్లకోటలో నీటమునిగిన పొగాకు,ఉల్లి,వేరుశనగ,కొర్ర పంటలు,కలుగోట్లలో మొక్కజొన్న పంట..**

**- పుల్లగుమ్మి,రామళ్లకోట,కలుగోట్లలోని వీధులలో ఉధృతంగా ప్రవహించిన వర్షపునీరు..**

వెల్దుర్తి,సెప్టెంబర్21,ప్రభాతవార్త
వెల్దుర్తి మండలంలో ఎడతెరపి లేకుండా శనివారం సాయంత్రం 4గంటల నుంచి దాదాపు 3 గంటల పాటు కురిసిన వర్షం కారణంగా వెల్దుర్తితో పాటు పలు గ్రామాల్లో వాగులు,వంకలు పొంగి పొర్లాయి.కోతకు వచ్చిన పంటలు నీటమునిగాయి. వెలు ్దర్తి మండలంలోని వెల్దుర్తి, రామళ్లకోట, పుల్లగుమ్మి,కలుగోట్లతో పాటు పలు గ్రామాలో ్ల పంటపొలాల్లో వాననీరు ప్రవహించింది. మోకాళ్లలోతు నీటితో పంటపొలాలు నీటికుంటలుగా మారాయి.మండలంలోని రామళ్లకోటలో రైతులు ఓం



మధుకు చెందిన 3 ఎకరాల పొగాకు,3 ఎకరాల ఉల్లి, మనోహర్‌వి పత్తి 2 ఎకరాలు,పొగాకు 2ఎకరాలు, దస్తగిరి, శివ, మద్దయ్యల పొలాల్లోని పొగాకు,ఉల్లి, వేరుశనగ,కొర్ర పంటలు నీట మునిగాయి.పొగాకు ఎకరాలు రూ.30వేలు,పత్తిసాగుకై ఎకరాకు రూ.50వేలు, ఉల్లిసాగుకై ఎకరాకు రూ.80వేలు,కొర్రకు ఎకరాకు రూ.20వేలు ఖర్చు చేసినట్లు రైతులు తెలిపారు.ఈ వర్షంతో తమ చేతికందుతుందన్న పంటలు నాశనమయ్యాయని వారు తీవ్ర ఆవేదన చెందారు.దీంతో తమకు తీవ్రనష్టం వాటిల్లిందని తమకు ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు. రామళ్లకోట, పుల్లగుమ్మి, కలుగోట్ల గ్రామాల్లోని వీధులలో సైతం వర్షపునీరు ఉధృతంగా ప్రవహించి రాకపోకలు స్తంభించాయి.

## వైకాపా పార్టీ అసత్య.. తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు..!

**- చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం : ఎంపి బస్తిపాడు నాగరాజు,తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్**

ఆలూరు,సెప్టెంబరు 21,ప్రభాతవార్త
వైకాపా పార్టీ చేస్తున్న అసత్య..తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని..కర్నూలు ఎంపి బస్తిపాడు నాగరాజు,ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్‌లు అన్నారు. శనివారం ఆలూరు మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఎంపి,టిడిపి ఇంచార్ ్జలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. మొలగవల్లి గ్రామంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణం నందు నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం హయాంలో చేసిన తప్పులకు మూల్యం వారు చెల్లించుకోక తప్పదన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం,కలియుగ దైవం తిరుపతి వెంకటేశ్వరస్వామి లడ్డూను అపవిత్రం చేసిన వైకాపా నాయకులకు శిక్ష తప్పదని వారన్నారు. అలాగే గత పదిరోజుల క్రితం విజయవాడలో వరద బాధితులకు ముఖ్యమంత్రి అండగా ఉండి ఎప్పటికప్పుడు వరద బాధితుల యోగక్షేమాలు తెలుసుకుంటూ వారికి వెన్నంటే అండగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే అవ్వ,తాతలకు ఇచ్చే పించన్ రూ.3వేల నుండి రూ.4వేలకు పెంచారని అలాగే ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేసేందుకు పక్కా ప్రణాళిక ద్వారా కృషి చేస్తున్నారన్నారు. దీపావళికి దీపం పథకం,ఉచిత బస్సు



సౌకర్యం కల్పిస్తామన్నారు. ఆలూరు నియోజకవర్గంలోని వేదావతి,నగరడోన ప్రాజెక్టుల నిర్మాణానికి సహకారం అందిస్తామని వారన్నారు. సిఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రధాని మోడీ,సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ల నేతృత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు వారు ఎనలేని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మొక్కలను నాటారు. తదనంతరం ఎంపి నాగరాజు,టిడిపి ఇంచార్ ్జ వీరభద్రగౌడ్‌లను తెదేపా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్‌రాజు,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రామ్‌నాథ్ యాదవ్,బిజెపి నాయకులు బసవరాజు,రాము యాదవ్,సీనప్ప,సూరి,వెంకటేష్,మోక మల్లయ్య,అంజినేయ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు దోహదం

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు**

**- రెండు అన్న క్యాంటీన్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి**

ఎమ్మిగనూరు సెప్టెంబరు 20 ప్రభాతవార్త
పేదవాడి ఆకలి తీర్చేందకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారని అన్నారు.ఈ అన్న క్యాంటీన్‌లు పేదవాడికి ఎంత దోహపడుతుందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు.ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్ మరియు శ్రీనివాస థియేటర్ ఎదురుగా రెండు అన్న క్యాంటీన్లు ఎమ్మెల్యే చేతుల మీదుగా అల్పాహారంతో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్‌లను మూసివేసి పేదల కడుపు కొట్టిందని అన్నారు.అలాగే కుటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పునఃప్రారంభం చేశారని పేర్కొన్నారు.పేదలు వివిధ పనులు మీద పట్టణానికి వస్తుంటారని వీరికి రూ5కే అల్పాహారం,భోజనం అందించాలన్నాదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.ప్రజల అందురూ కుడా అన్న క్యాంటీన్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి,టీడీపీ నాయకులు,కౌన్సిలర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం ద్వారనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..

హొళగుంద, సెప్టెంబరు 21,ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ద్వారనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని నెరణికి,సులువాయి గ్రామాల తెదేపా నాయకులు అన్నారు. ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ స్టిక్కర్లను అంటిస్తూ సిఎం చంద్రబాబు వందరోజుల పరిపాలన గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల్లో ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు చేశారని అలాగే మెగా డిఎస్సి నోటిఫికేషన్,అన్నాక్యాంటీన్లు,పింఛన్ల పెంపు తదితర హామీలు నెరవేర్చారన్నారు. అలాగే ముమ్ముందు సూపర్‌సిక్స్ పథకాలు కూడా ఒక్కొక్కటిగా అమలు చేస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ,నెరణికి గ్రామ సచివాలయ సిబ్బంది, టిడిపి కార్యకర్తలు,బూత్ ఇంచార్జ రాంపురం సదాశివప్ప,రాజశేఖర్,ఆదివాసప్ప,హెచ్ మల్లికార్జున,సులువాయి గ్రామ పంచాయతీ సెక్రటరీ రంగస్వామి,అగ్రికల్చర్ సిబ్బంది సాయికృష్ణ,విఆర్ఓ వీరేష్,తెదేపా నాయకులు రాఘవేంద్ర చౌదరి,మల్లికార్జున,తిమ్మప్ప,నాగేంద్ర,నాగరాజు,వెంకటేష్,బారికి మల్లికార్జునలు పాల్గొన్నారు.

## వరద బాదితుల కోసం సాయివాణి స్కూలు విరాళం



నంద్యాల, సెప్టెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి : వరద బాదితుల సహాయార్థము నంద్యాలో విరాళాల వెల్లువ కొనసాగుతుంది. వాటిని మంత్రి యన్‌యండి ఫరూక్ అందిస్తు తమ దాతృత్వంను అందరూ చాటుకుంటున్నారు. అందులో బాగంగా శనివారము సాయివాణిఇంగ్లీసు మీడియం స్కూలు యాజమాణ్యం రూ 25000చెక్కును మంత్రి ఫరూక్ అందించారు. ఈసందర్బముగా వారు మాట్లాడుతూ ఎపిలో వరదలలు రావడము చాల ఖబాదాకరమైన విషయామన్నారు. ఇందులో చాలా మంది నిరుపేదలుగా మిగిలారని వారి కోసం మా వంతు సహాయార్థము ఈ 25000అమౌంటును సియం రిలీఫ్ ఫండుకి అందిస్తున్నామని చెప్పారు.

## గ్రామ అభివృద్దే తమ లక్ష్యం

హొళగుంద, సెప్టెంబరు 21,ప్రభాతవార్త

గ్రామ అభివృద్దే తమ లక్ష్యమని ఎల్లార్తి సర్పంచ్ కురువ చాముండేశ్వరి,యువనేత దర్గప్ప,ఎస్‌కె గిరిలు అన్నారు. శనివారం ఎల్లార్తి గ్రామంలో బస్టాండ్ నుండి కాల్వ కట్ట దర్గా వరకు నూతనంగా డ్రైనేజీని ఏర్పాటు చేశారు ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ వర్షం వస్తే నీరు ఇళ్లలోకి వచ్చేవని ప్రజల ఇబ్బందులను గుర్తించి డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడంతో నీరు ఇళ్లలోకి రావని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే గతంలో ఊరిలో నుండి వచ్చే నీరు డ్రైనేజీ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారన్నారు. డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడంతో నీరు డ్రైనేజీ కాలువలో వెళుతుందన్నారు. గ్రామ అభివృద్దే తమ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం....

- క్లస్టర్-2 ఇన్‌చార్జి హెచ్.కొట్రేష్‌గౌడ్ పిలుపు

కౌతాళం, సెప్టెంబర్21, ప్రభాతవార్త; ప్రతిఒక్కరూ బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదామని క్లస్టర్-2 ఇన్‌చార్జి హెచ్.కొట్రేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మండలంలోని ఉరుకుంద గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా-2024 కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత గురించి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. నలుగురికి దీనిపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రవి, బూత్ ఇన్‌చార్జి నరసింహులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు జయప్ప, పక్కీరయ్య, ప్రకాష్, వెలుగు సిబ్బంది చంద్రశేఖర్, సీసీలు బుక్ కీపర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న పిఎఫ్ చెల్లించాలి

ఆత్మకూరు, సెప్టెంబర్21,ప్రభాతవార్త: మున్సిపల్ కార్మికులకు సమ్మె కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, అధ్యక్షులు రజాక్, ఉపాధ్యాక్షులు రణదీర్, ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగన్న, గొడుగు రాజు, తిమ్మయ్య, పెద్ద నాగరాజులు అన్నారు. శనివారం పట్టణంలో పాత మున్సిపల్ కార్యాలయం దగ్గర మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటిలో 2016 సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న పిఎఫ్ కార్మికుల అకౌంట్లో జమ చేయాలన్నారు. మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్, రిస్క్ అలెవెన్సు ఇవ్వాలన్నారు. కొత్తగా తీసుకున్న కార్మికులకు ఆప్కాస్ జీతాలు, హెల్త్ అలెవెన్సు అమలు చేయాలన్నారు. మరణించిన కార్మికుల కుటుంబాలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు నాగన్న, సురేష్, రవి, రఫిక్, సుధాకర్, రాజేష్, సువర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారుల అనుమతులు లేకుండా టపాసుల విక్రయాలు జరిపితే చర్యలు

ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్

ఆత్మకూరు, సెప్టెంబర్21,ప్రభాతవార్త: పోలీసు అధికారుల అనుమతులు లేకుండా టపాసుల విక్రయాలు జరుపుతే చర్యలు తీసుకోక తప్పదని ఆత్మకూరు డిఎస్పీ ఆర్.రామాంజి నాయక్ తెలిపారు. శనివారం పట్టణంలోని పలు దుఖాణాలపై అకశ్మికంగా తనీఖీలు చేపట్టారు. చీకటి వ్యాపారాలు కొనసాగించి టపాసులను ఇళ్లమద్యలో అక్రమ వ్యాపారాలు కొనసాగించే విదంగా వ్యవహరిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. ఈ తనీఖీలలో పలు దుఖాణాలలో జరుగుతున్న అక్రమ వ్యాపారాలను గుర్తించిన్నట్లు వివరించారు. ఏవైన వ్యాపారాలు కొనసాగిస్తే తప్పని సరిగ్గాపోలీసు అధికారుల అనుమతులు తీసుకోవాలని టపాసుల వ్యాపారాలకు సలహాలు అందించారు. ముఖ్యంగా పాత టపాసులను గోడౌన్‌లలో నిల్వఉంచి రహస్యంగా అమ్మకాలు జరిపిన పోలీసులకు వచ్చే సమాచారం తప్పని సరిగ్గా ఉంటుందని చెప్పారు. తప్పని సరిగ్గా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతోనే పోలీసు సబ్ డివిజన్ పరిధిలో టపాసుల విక్రయాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ దాడులో సిఐ, ఎస్‌ఐలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడమే లక్ష్యం

మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛతహి కార్యక్రమం

ఆత్మకూరు, సెప్టెంబర్21,ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టానాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమంపై అవగాహన కల్పించుకోవడంలో ప్రజలు ముందుండాలని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ప్రజల ఆరోగ్య జాగ్రత్తలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వచ్ఛత హీ కార్యక్రమాన్ని పురపాలక సంఘం ప్రతిరోజు కొనసాగించే విదంగా మున్సిపల్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడంలో ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఏఈ ఓబులేసు, టి.ఎంసి.వెంకటేశ్వర్లు, మెప్మా సీఈఓ హుసేన్ బి, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపి నాగరాజు

ఆదోని,సెప్టెంబరు 21,ప్రభాతవార్త : డివిజన్ పరిధిలోని ఆస్పరి మండల పరిధిలోని పుటకలమర్రి వద్ద ఉన్న ఏపి మోడల్ స్కూల్‌ను ఎంపి బస్తిపాటి నాగరాజు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇది మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆలూరు మండలం మొలగవల్లిలో పాల్గొని తిరుగు కర్నూలు ప్రయాణంలో మోడల్ స్కూల్‌ను పరిశీలించి స్కూల్‌లో సమస్యలు,మద్యాహ్న భోజనం పథకం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి మాజీ ఎంపిపి కృష్ణయాదవ్,టిడిపి నాయకులు బత్తిన జీవన్‌కుమార్,శేషిరెడ్డి,ముత్తుకూరు మల్లికార్జున,రాజశేఖర్,సంజన్న,టిడిపి యూత్ అధ్యక్షులు రఘుయాదవ్,శ్రీనివాసులు,ఓబులేసు,సీనియర్ నాయకులు తదితరులున్నారు.

## ఆలూరు అభివృద్ధికి అడుగులు వేస్తున్న జర్నలిస్ట్‌లు

ఆలూరు రూరల్, సెప్టెంబర్21, ప్రభాతవార్త: వెనుకబడిన ఆలూరు ప్రాంతం అభివృద్ధికి ఆలూరు ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో నడుం బిగించారు. ఆలూరులో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను ప్రజాప్రతినిధులను, అధికారులను భాగస్వాములను చేస్తూ ఆదివారం ఆలూరులో ఆంధ్ర ప్రాంతం అభివృద్ధి, మీడియా, ప్రజాప్రతినిధులు, అధికారుల పాత్ర అనే అంశం పై సెమినార్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి టీజీ భరత్, పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, ఆలూరు, పత్తికొండ, గుంతకల్ ఎమ్మెల్యేలు విరూపాక్షి, రామాంజనేయులు, గుమ్మనూరు జయరామ్‌లతోపాటు ఆలూరు టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం జ్యోతి శివప్రసాద్, జనసేన నేత వెంకప్ప, బీజేపీ, బీఎస్పీ, కమ్యూనిస్ట్ పార్టీ నేతలు, జెడ్పీటీసీలు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, ఏపీయుడబ్ల్యూజే జిల్లా నాయకులు, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు, కూటమి పార్టీ నేతలు, న్యాయవాదులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు ప్రాంతంలో నెలకొన్న సమస్యల పై ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీయుడబ్ల్యూజే జిల్లా నాయకులు సుంకన్న, స్వరూప్, శ్రీధర్, చంద్రమోహన్, తాలుకా అధ్యక్షులు సురేష్, కార్యదర్శి చంద్రబాబు, మండల అధ్యక్షులు గోపాల్, కార్యదర్శి వీరేష్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పక హాజరుకావాలన్నారు.

## క్రిష్ణాపురంలో ఇది మంచి ప్రభుత్వం

వెల్దుర్తి,సెప్టెంబర్21,ప్రభాతవార్త : మండలంలోని క్రిష్ణాపురం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంను ఆ గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ మునెయ్య ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన గ్రామ తెదేపా నాయకులతో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ పోస ్టర్లను అతికించే చర్యలు తీసుకున్నారు.కరపత్రాలను లబ్దిదారులకు అందించారు.సంక్షోభంలో సైతం సంక్షేమ కార్యక్రమాలైన ఫించన్లను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా సిఎంఆర్‌ఎఫ్‌కు విరాళం

-దాతలను అభినందించిన మంత్రి టీజీ భరత్



కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: విజయవాడ వరదబాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావడం ఎంతో సంతోషించదగ్గ విషయమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. వరదబాధితులను ఆదుకునేందుకు సిఎంఆర్‌ఎఫ్‌కు మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా క్రెడాయ్ కర్నూలు చాప్టర్ తరుపున రూ.6.50 విరాళం అందించారు. కర్నూలు నగరంలోని కార్యాలయంలో మంత్రి టీజీ భరత్‌ను కలిసి చెక్కును అందజేశారు. ఈసందర్భంగా దాతలను మంత్రి టీజీ భరత్ అభినందించారు. విపత్కర పరిస్థితుల్లో చిన్నసహాయమైన ఎంతో ఉపయోగపడుతుందని టీజీ భరత్ చెప్పారు. సిఎం చంద్రబాబు నాయుడు వరద బాధితులను ఆదుకునేందుకు నిద్రహారాలు పక్కనపెట్టి కష్టపడ్డారన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం చుసుకుంటుందన్నారు. ఈకార్య క్రమంలో కర్నూలు క్రెడాయ్ సభ్యులు పాల్గొన్నారు.

## సూపర్‌సిక్స్ పథకాలను మరిపించేందుకే తిరుపతి లడ్డు రాజకీయం

:- చంద్రబాబు మోసపు మాటలు ప్రజలు గమనిస్తున్నారు

చిప్పగిరి,సెప్టెంబరు 21,ప్రభాతవార్త : ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండ వాటిని ప్రజలు అడగకుండ మభ్యపెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తిరుపతి లడ్డూ రాజకీయం చేస్తున్నారని చిప్పగిరి ఎంపిపి దంపతులు దేగులపాడు జూటూరు హేమలత,మారయ్యలు ఆరోపించారు. శనివారం చిప్పగిరిలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,ఉచిత సిలిండర్,తల్లికి వందనం వంటి పథకాలు అమలు వందరోజులైనా ఎందుకు నోచుకోలేదని కూటమి నాయకులు గ్రామాల్లో వెళ్లినప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. వందరోజుల పరిపాలన అంటూ గ్రామాల్లోకి వెళ్లినప్పుడు వారు తల్లికి వందనం,ఉచిత గ్యాస్,ఉచిత బస్సు వీటిని అడగకూడదని వైసిపి నాయకులపై బురదజల్లే రాజకీయాలు చేస్తూ సిఎం చంద్రబాబు తిరుపతి లడ్డూ రాజకీయం తాజాగా తెరపైకి తెచ్చాడని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు కుటిల రాజకీయాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. తిరుపతి లడ్డూ రాజకీయం దేవునితో చెలగాటమాడినట్లు ఉందన్నారు. వందరోజులు కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఏం మేలు జరిగిందని ప్రశ్నించారు. గ్రామాలకు ఇంటింటికి వెళ్లే నాయకులు ఏం చేశారో వాగ్దానాలు ఏమి అమలు చేశారో ప్రజలకు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## బాధితులకు విరాళం రూ.25011 సేకరణ

గోనెగండ్ల సెప్టెంబరు 21 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ ఆన్ ఎయిడెడ్ పాఠశాలల సంఘం మరియు ఎమ్మిగనూరు సంఘం ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల కోసం రూ.25011 రూపాయలను శ్రీరామ యుపి స్కూల్ విద్యార్థులు విరాళాలు సేకరించారు.ఈ విరాళం మొత్తం ఎమ్మిగనూరు ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ ఆన్ ఎయిడెడ్ పాఠశాలల సంఘంకి స్కూల్ కరస్పాండెంట్ సుబ్రమణేశ్వరరావు అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ ఆన్ ఎయిడెడ్ పాఠశాలల సంఘం మరియు తాలూకా సంఘం ఆదేశాల మేరకు విద్యార్థుల చేత వరద బాధితులకు విరాళాలు సేకరించారని వారు తెలిపారు.సేకరించిన విరాళంను తాలూకా సంఘంకి రూ.25,011 రూపాయలు అందజేసినట్లు వారు తెలిపారు.

## పెద్దకొట్టాలలో ఇది మంచి ప్రభుత్వం

నంద్యాల టెక్కె, 21 సెప్టెంబరు, ప్రభాతవార్త: నంద్యాల మండలంలోని పెద్దకొట్టాల గ్రామంలో శనివారం ఇది మంచి ప్రభుత్వం, స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలను నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో ఎంపీడీఓ సుగుణ శ్రీ, ప్రత్యేకాధికారి శ్రీనివాసులురెడ్డిలు పాల్గొని కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లను అతికించి కరపత్రాలను అందజేశారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలతో ఎంపీడీఓ, ప్రత్యేకాధికారి సమావేశం నిర్వహించి పారిశుద్ధ్యం, చెత్తను అందించడంలో ఎలాంటి సహాయం అందించాలి తదితర అంశాలపై చర్చించారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, గ్లౌజులు, బూట్లు ఎంపీడీఓ అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె.వెంకటరమణ, ఎంపీటీసీ కె.నాగేశ్వరరావుతో పాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బోధన లేని బిఈడి కళాశాల

:- ప్రభుత్వ నిబంధనలను గాలికి వదిలేసిన కళాశాల యాజమాన్యం

పత్తికొండ,సెప్టెంబరు 21,ప్రభాతవార్త : స్థానిక పట్టణ శివారులోని సెయింట్ పీటర్స్ ప్రైవేటు బిఈడి కళాశాలలో అధ్యాపకులు లేక విద్యార్థులకు బోధన కరువైందని విద్యార్థులు వాపోతున్నారు. విద్యార్థులు ఎన్నో ఆశలతో మెరుగైన విద్య కోసం ఆ కళాశాలలో చేరితే అక్కడ వారి ఆశలన్నీ అడియాశలైపోతున్నాయని ఈ కళాశాలలో ఎందుకు చేరామని విద్యార్థులు సందిగ్దానికి గురవుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. బిఈడి కళాశాలలో అన్ని సబ్జెక్టుల వారిగా దాదాపు 14మంది అధ్యాపకులు ఉండాల్సి ఉండగా ఆ కళాశాలలో ఒక్క అధ్యాపకుడు కూడా లేకపోవడం గమనార్హం. ఆ కళాశాలలో దాదాపుగా వందమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రతి ఏడాది అడ్మిషన్లు కొనసాగుతున్నాయి. కానీ చదువు చెప్పే అధ్యాపకులు లేకపోవడంతో కేవలం విద్యార్థులు పరీక్షలకు మాత్రమే హాజరవుతున్నట్లు సమాచారం. ఆ కళాశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా కళాశాలను నడుపుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని విద్యార్థులు వాపోతున్నారు.

## వెల్దుర్తిలో ఘనంగా తిక్కనరసింహాయ్యతాత 41వ తిరుణాల

వెల్దుర్తి,సెప్టెంబర్21,ప్రభాతవార్త : వెల్దుర్తి పట్టణ సమీపంలోని 44వ జాతీయరహాదారి ప్రక్కన వెలసిన తిక్కనరసింహయ్యతాత ఆలయంలో శనివారం తిక్కనరసింహాయ్యతాత 41వ తిరుణాల మహోత్సవం ఆలయ అధ్యక్షులు జి.సి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అశేష భక్తజనుల నడుమ ఘనంగా నిర్వహించారు.ఆలయంలో స్వామి వారికి పంచామృతాభిషేకం,దూపదీపనైవేద్యం,మహామంగళహారతి ఇచ్చారు.అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు.అదేవిధంగా రాత్రి10.30 నిమిషాల నుంచి మరుసటి రోజున తెల్లవారే వరకు అఖండ భజన,నందికోల సేవలు నిర్వహించారు.

## సేంద్రియ ఎరువులను వాడండి

వెల్దుర్తి,సెప్టెంబర్21,ప్రభాతవార్త : పంటల సాగులో రసాయనిక ఎరువులకు బదులుగా సేంద్రియ ఎరువులు వాడాలని నవభారత్ ఫర్టిలైజర్ మార్కెట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రామానాయుడు రైతులకు సూచించారు.మండలంలోని పుల్లగుమ్మి,రామళ్లకోట,బోయినపల్లి గ్రామాల్లోని రైతులకు ఆయా గ్రామాల్లో శనివారం సేంద్రియ జీవన ఎరువులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రామానాయుడు,ఏఆర్‌ఎస్‌ఎం అయ్యస్వామి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కిరాణ బాణసంచా దుకాణాలను పరిశీలించిన ఎస్‌ఐ



ఆలూరు రూరల్, సెప్టెంబర్21, ప్రభాతవార్త: ఆలూరు మండలంలో అనుమతి ఉన్న బాణసంచా దుకాణాలు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలని ఆలూరు ఎస్‌ఐ నరసింహులు తెలిపారు. శనివారం పట్టణంలోని పలు దుకాణాలను ఎస్‌ఐ పరిశీలించారు. బాణసంచా విక్రయాలకు అనుమతి ఉన్న బజ్జీల శివప్ప మరియు హోటల్ వీరభద్ర గౌడ్‌లు దీపావళి పండుగకు ఫైర్ సేఫ్టీ అలాగే పోలీసు అధికారుల అనుమతి తీసుకుని జనసంచారంలేని ప్రదేశాల్లో బాణసంచాలను విక్రయించాలని వారికి సూచించారు. అదే విధంగా ఆలూరు పట్టణంలో పలు కిరాణ షాపు దుకాణాల నుండి గుట్కాలు మరియు పాన్ మసాలాలు సప్లయ్ చేస్తున్నారంటూ నా దృష్టికి వచ్చిందని అలాంటి వారు ఇక నుండి మానుకోవాలని లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుకాణాదారులను ఎస్‌ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం పట్టివేత



దేవనకొండ,సెప్టెంబరు 21,ప్రభాతవార్త

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ గిరిబాబు శనివారం విలేకర్లకు తెలిపారు. మండల పరిధిలోని ఈదుల దేవరబండ గ్రామ శివారులోని ఎర్రబాడు అడ్‌రోడ్డు దగ్గర పర్ల గ్రామానికి చెందిన చింతకాయల రమేష్ తండ్రి చింతకాయల నారాయణ అనే వ్యక్తి తన యొక్క ప్యాసింజర్ ఆటోలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యంను తరలిస్తున్నాడని సమాచారం తెలుసుకుని తమ సిబ్బందితో కలిసి అతనిని అరెస్టు చేసి 30బాక్సుల ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ(90ఎంఎల్) పట్టుకున్నట్లు తెలియజేశారు. అక్రమ మద్యానికి వాడిన ఆటో ఏపి21టిసి 1786పంచనామ ద్వారా స్వాధీనం చేసుకుని తదుపరి రిమాండ్ నిమిత్తం ముద్దాయిని పత్తికొండ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు తెలిపారు.

## పోస్ట్ గ్రాడ్యుయేట్‌లకు ప్రత్యేక పాఠ్యాంశాల రూపకల్పన

కర్నూలు విద్య, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: ప్రపంచానికి భవిష్యత్తు నాయకులను దిద్దే లక్ష్యంలో భాగంగా గ్రాడ్యుయేట్స్ ప్రొఫెషనల్ కోసం పోస్టు గ్రాడ్యుయేట్ ప్రొగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ ఫర్ యంగ్‌లీడర్ ్స పేరుతో ఇండియన్ స్కూల్ అఫ బిజినెస్ పరిచయం చేస్తుందని డీన్ ప్రొఫెసర్ మదన్ పిల్లుట్ల శనివారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రెష్ గ్రాడ్యుయేట్‌లు కేరిర్ తొలిదశ ప్రొఫెషనల్ కోసమే మేనేజ్‌మెంట్‌లో ప్రారంభించినట్లు చెప్పారు. 2001లో కార్యకలాపాలు ప్రారంభించిన నాటి నుంచి మేనేజ్‌మెంట్ విద్యలో సరికొత్త బెంజ్ మార్కులను నెలకొల్పడానికి ప్రపంచ భవిష్యత్తు నాయకులను తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగానే అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించారు. ఇందులో బిజినెస్ డిజైన్ ల్యాబ్, ఇన్నోవేషన్ ల్యాబ్‌తోపాటు అనుభవపూర్వక అభ్యాసాలుచేర్చి పాఠ్యాంశాలుగా రూపొందించబడ్డాయని తెలిపారు. ఇందులో విద్యార్థులు తప్పనిసరిగా రెండు నెలల వేసవి ఇంటర్న్‌షిప్ పూర్తిచేయాల్సి ఉంటుంది. ధరఖాస్తు చేసుకునేందుకు అసక్తిగల విద్యార్థులు విద్యార్హతలు, అనుభవం, వివరాలు చెల్లుబాటు అయ్యే జిమాట్ లేదా క్యాట్ స్కోర్ సమర్పించాల్సి ఉంటుంది.ఎంపికైన విద్యార్థులకు ప్రముఖ పరిశ్రమ అభ్యాసకులు, విద్యావేత్తలు పూర్వవిద్యార్థులతో కూడిన ప్యానల్ ఇంటర్వ్యూ చేస్తుందని స్పష్టం చేశారు. మెరిట్ కమ్ నీడ్ ప్రమాణాల అధారంగా 40-50 శాతం తరగతి అధారిత స్కాలర్‌షిప్‌లు ఇవ్వబడతాయని తెలిపారు. మెరిట్ స్కాలర్‌షిప్‌లు అర్హులైన విద్యార్థులకు 100 శాతం ట్యూషన్ మినహాయింపు అందించవచ్చు.

## దోమల మందు పిచికారి



గడివేముల, సెప్టెంబర్21, ప్రభాతవార్త; మండలకేంద్రమైన గడివేములలో ప్రజల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని దోమల నివారణ చర్యలో భాగంగా పంచాయతీ అధికారులు కార్మికుల చేత దోమల మందును శనివారం పిచికారి చేయించారు. గ్రామంలోని పలు కాలనీల్లోని మురుగు కాలువల్లో దోమలు ఉండే ప్రదేశాలను గుర్తించి దోమల మందును పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దేశం నరేంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి తారకేశ్వరి, కాంట్రాక్టర్ విజయ్‌కుమార్, షఫీ, రఫీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతలో యువత భాగస్వాములు కావాలి




కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:

స్వచ్ఛత కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావాలని నగర పాలక ఆరోగ్య అధికారి డా.విశ్వేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స వ్చత హీ సేవా కార్యక్రమంలో భాగంగా దామోదరం సంజీవయ్య స్కూల్‌లో ముగ్గుల పోటీలను కొండారెడ్డి బురుజు వరకు కంట్రోల్ రూం కూడలి వరకు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ నాగరాజు, టిపిఆర్ఓ వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## కె.బొల్లవరంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

గడివేముల, సెప్టెంబర్21, ప్రభాతవార్త; మండలంలోని కె.బొల్లవరం గ్రామంలో శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని టీడీపీ నాయకురాలు సుభద్రరెడ్డి చేపట్టారు. ఇందులో భాగంగా ఇంటింటికి తిరుగుతూ వంద రోజుల ఎన్‌డీయే కూటమి పరిపాలన, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. పింఛన్ల పెంపు, డీయస్సీ నోటిఫికేషన్ జారీకి చర్యలు, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు తదితర వాటిపై ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తలారి బాలచంద్రుడు, కొండరాజు, నాగరాజు, ఐటీడీపీ రవికుమార్, విద్యాకమిటీ చైర్మన్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటపాడు కమ్మవారిపల్లె గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

కొలిమిగుండ్ల, సెప్టెంబర్21, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల పరిధిలోని కమ్మవారిపల్లె, కోటపాడు గ్రామాల్లో శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొలిమిగుండ్ల మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీడీపీ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వమని తెలిపారు. పేదల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలిపారు. సూపర్‌సిక్స్ పథకాలు విడతల వారిగా తూచ తప్పకుండా అమలు చేస్తామని ఆయన తెలిపారు. ప్రజలకు రాబోయే రోజులు చాలా మంచి రోజులని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కార ్యదర్శి శివరామిరెడ్డి, గ్రామ టీడీపీ నాయకులు వెంకటేశ్వరరావు, రామదాసు, మండల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఎంపిడివో నాగరాజు



బనగానపల్లె, సెప్టెంబర్21, ప్రభాతవార్త: ప్రతిఒక్కరు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని బనగానపల్లె ఎంపిడివో నాగరాజు సూచించారు. శనివారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఎంపిడివో నాగరాజు గ్రీన్ అంబాసిడర్లతో కలిసి పట్టణంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణంలో, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పార్క్, గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో చెత్తను తీసివేయించారు. అనంతరం పెట్రోల్‌బంకు సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛతా హీ సేవ గురించి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడివో నాగరాజు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమన్నారు. చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రతిఒక్కరు సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. స్వచ్ఛ భారత్ నిర్మాణంలో ప్రతిఒక్కరు భాగస్వాముల కావాలని తెలిపారు. స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాలు ఈనెల 17 నుండి అక్టోబర్ 2వ తేది వరకు కొనసాగుతాయన్నారు. బనగానపల్లె మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు నిర్వహించి స్వచ్ఛత ప్రతిజ్ఞ, మానవహారాలు నిర్వహించి పరిశుభ్రత చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఈవో, ఏపీఎం, ఈవోఆర్డీ, పంచాయతీ కార్యదర్శులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, వెలుగు సిబ్బంది, వీఆర్వో, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ పై జీవన ఎరువు తెగుళ్ల మందుల పంపిణీ



బనగానపల్లె, సెప్టెంబర్21, ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని పసుపల గ్రామ పంచాయతీ పరిధిలో జాతీయ పథకమైనటువంటి పోషక మరియు ఆహార భద్రత కార్యక్రమంలో భాగంగా శనివారం పసుపల గ్రామం నందు సుమారు 100 ఎకరాల్లో కందిపంటను సాగు చేస్తున్న రైతులను ఎంపిక చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ జీవన ఎరువు అయినటువంటి ట్రైకోడెర్మవిరిడి 50శాతం సబ్సిడీతో రైతులకు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే రాబోయే కాలంలో ఎంపికచేసిన రైతులకు పురుగు మందులు మరియు తెగుళ్ల మందులను 50శాతం సబ్సిడీతో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, రైతు నాయకులు, రైతు సోదరులు, వ్యవసాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో టీడీపీ కార్యకర్త మృతి

- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తుండగా గుండెపోటుకు గురైన బత్తుల సుంకన్న

గడివేముల, సెప్టెంబర్21, ప్రభాతవార్త; గడివేముల మండలంలోని కొరటమద్ది గ్రామంలో శనివారంనాడు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తుండగా గ్రామ టీడీపీ కార్యకర్త బత్తుల సుంకన్న(38) గుండెపోటుకు గురై మృతిచెందారు. సంఘటనా స్థలంలోనే ఉన్న గ్రామ టీడీపీ నాయకులు కృష్ణమాచారి సుంకన్న మృతుని కుటుంబాన్ని ఓదార్చారు. సుంకన్న మృతి తీరనిలోటని వాపోయారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ ఘటన జరిగినప్పుడు సచివాలయ సిబ్బంది కూడా తమతో ఉన్నారని తెలిపారు.

# ఫ్రీ హోల్డ్ భూముల రీవెరిఫికేషన్ పక్కాగా ఉండాలి- ఆర్డీఓ



**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 21, ప్రభాతవార్త** అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు (ఫ్రీహోల్డ్) పొందిన రైతన్నల భూముల రీ వెరిఫీకేషన్ వివరాలు పక్కాగా వుండాలని ఆర్డీఓ దాసు రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక తహాశీల్ధార్ కార్యాలయంలో ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల రీ వెరిఫికేషన్ చేయాల్సిన విధానాన్ని ఆర్డీఓ శనివారం రెవెన్యూ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో అసైన్డ్ భూముల చట్ట సవరణ ద్వారా ఫ్రీహోల్డ్ అయిన భూముల రిజిష్టేషన్లను కూటమి ప్రభుత్వం నిలిపివేసిన విషయం తెలిసిందేనన్నారు. ఈ భూములన్నింటి పైన త్వరతగతిన విచారణ నిర్వహించి, రీవెరిఫీకేషన్ చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో రెవెన్యూ సిబ్బంది రీ వెరిఫికేషన్ లో పూర్తిగా నిమగ్నమయారన్నారు. రైతులకు ఏ సంవత్సరం లో అసైన్మెంట్ చేసింది, ఆన్‌లైన్లో ఎవరి పేరు వుంది, ఫ్రీహోల్డ్ రైతు ఎవరు, రిజిస్ట్రేషన్ ఎవరి పేరున అయిందన్న వివరాలను రీవెఫికేషన్ చేసే సమయంలో ప్రత్యేక ఫారంలో నమోదు చేయాలన్నారు. డి పట్టా భూములు, ఇనామ్ భూములు, జాయింట్ ఎల్‌పిఎం భూములు, మార్టిగేజ్ భూములు, అసైన్డ్ మెంట్ పట్టాలు తదితర వాటికి సంబందించిన రికార్డులను క్షుణంగా పరిశీలించాలన్నారు. ఫ్రీహోల్డ్ భూములకు సంబందించిన అన్ని ఆధారాలతో ప్రతి రైతుకు ఓ ఫైల్ సిద్దం చేసి కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు అందజేయడం జరుగుతుందన్నారు. పాములపాడు, బండి అత్మకూరు, జూపాడుబంగ్లా మండలాల్లో సూమారు 9 వేల ఎకరాలకు సంబందించిన రికార్డులను రీ వైరిఫికేన్ చేసేందుకు కలెక్టర్ తనను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారన్నారు. 2350 ఫ్రీహోల్డ్ రికార్డులకు సంబందించిన పూర్తి ఆధారాలను ఈ నెల 25 వ తేది లోపల ఆర్డీఓ కార్యాలయంలో అందజేయాలని తహాశీల్ధార్, డిప్యూటీ తహాశీల్ధార్లను, విఆర్‌ఓలను ఆదేశించారు. ఫ్రీహోల్డ్ భూముల రికార్డులలో తప్పులు దొర్లినా, రికార్డులు సరిగా చూపకపోయినా సంబందిత రీ సర్వే డిప్యూటీ తహాశీల్ధార్లు, రెగ్యూలర్ డిప్యూటీ తహాశీల్ధార్లపై చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. చుక్కల భూములుగా నమోదై 20 సంవత్సరాలు అండగల్ వుండి, ఆర్ఓఆర్‌లో నమోదై వుండి, ఫ్రీహోల్డ్‌గా ప్రకటించిన సర్వే నెంబర్లను తిరిగి నిషేదిత భూముల జాబితాలో చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, డిప్యూటీ తహాశీల్దార్లు చంద్రశేఖర్, నాగన్న, ఆర్ఐ శ్రీరంగారెడ్డి, మండల సర్వేయర్ షాహనా పర్వీన్, వి ఆర్ఓలు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

## సబ్ జైలును ఆకస్మిక తనిఖీ చేసిన జిలా జడ్జి



**నందికొట్కూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** పట్టణంలోని సబ్ జైలును ప్రిన్సిపల్ జిల్లా జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.కబర్ధి, సెక్రటరీ డి.ఎల్.ఎస్.ఎ. బి.లీలా వెంకట శేషాద్రి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా వారు జైలు గదులను, భోజన వసతి సౌకర్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఖైదీల యొక్క నేరాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి ఉచిత న్యాయ సహాయం పొందుట గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రయదర్శిని, జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య, ప్యానల్ లాయర్ వి.అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

## విజన్ గల నాయకుడు చంద్రబాబునాయుడు

:- వందరోజుల పరిపాలనపై ప్రజలు సంతృప్తికరం
:- వాల్మీకి సీనియర్ నాయకుడు కొండ గోవిందప్ప



**చిప్పగిరి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనకు యోగ్యుడు విజన్ గల నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని చిప్పగిరి మండల టిడిపి సీనియర్ నాయకుడు, వాల్మీకి నాయకుడు కొండ గోవిందప్ప పేర్కొన్నారు. శనివారం ఆలూరు టిడిపి కార్యాలయంలో కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాడు నాగరాజు, ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ వీరభద్రగౌడ్‌లను వాల్మీకి నాయకుడు కొండ గోవిందప్ప మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా కొండ గోవిందప్ప మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడుతోనే సాద్యమన్నారు. దీంతో రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధిక స్థానాలు మెజార్టీ అందజేసి పట్టం కట్టారన్నారు. దేశంలో ఈ ఎన్నికల్లో మొదటిసారిగా టిడిపి కనీవినీఎరుగని రీతిలో విజయఢంకా మారుమ్రోగించిందని పేర్కొన్నారు. చిప్పగిరి మండలంలో పలు సమస్యలను ఎంపి బస్తిపాడు నాగరాజు, ఇంచార్జ్ వీరభద్రగౌడ్‌ల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. త్వరలో జరగబోయే జడ్‌పిటిసి ఉప ఎన్నికల్లో తాను చిప్పగిరి మండల టిడిపి అభ్యర్థిగా బరిలో ఉంటానని అందరి సహకారం తనకు అందించాలని కోరినట్లు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 100రోజుల పాలన సంతృప్తికరంగా ఉందని ఇది మంచి ప్రభుత్వమని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి మండల టిడిపి నాయకులు గుమ్మనూరు అంపయ్య, జనార్ధన్ స్వామి, బోగేష్ స్వామి, కొండా రామాంజనేయులు, కొండ రామకృష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గస్థాయికి 120 మంది క్రీడాకారులు ఎంపిక

**కొత్తపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్తః** నందికోట్కూరు నియోజకవర్గంకు 120 మంది క్రీడాకారులు పలు క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ఎస్‌జిఎఫ్ మండల కో-ఆర్డినేటర్ మురళినాయక్ తెలిపారు. శనివారం రెండవ రోజు పరుగు పందెం, షాట్‌ఫుట్, జావలిన్ త్రో క్రీడాపోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో రెండు రోజుల పాటు అండర్-14, అండర్-17 మండలస్థాయి స్కూల్ గేమ్స్ బాల బాలికల క్రీడాపోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈపోటీలకు మండలంలో ఉన్న పలు పాఠశాలల నుంచి సుమారు 150 మంది విద్యార్థులు క్రీడాపోటీల్లో పాల్గొన్నారు. అయితే నియోజకవర్గ స్థాయికి 120 మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు నందికోట్కూరు నియోజకవర్గంలో జరిగే పలు క్రీడా పోటీల్లో పాల్గొంటారు. నియోజకవర్గస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి మండలానికి మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సుంకన్న, స్వప్నశ్రీ, రీనా బేగం, క్రీడాకారులు ఉన్నారు.

## వందరోజుల్లో మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



ఆదోని, సెప్టెంబరు 21, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన వందరోజుల పరిపాలనలోనే హామీలు అమలు చేసి మాట నిలబెట్టుకున్నారని టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు అన్నారు. శనివారం మండల పరిధిలోని బైచిగేరి, చిన్నపెండేకల్ గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామాల్లో పర్యటించి గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికల ముందు రూ.3వేలు ఉన్న పింఛన్ రూ.4వేలకు వికలాంగులకు రూ.6వేల పింఛన్‌ను ఎన్నికల ముందు నుంచి రెండు నెలలు కలిపి మొత్తం 3నెలలకు పింఛన్ అందించాలని, ల్యాండ్ టైటిల్ యాక్ట్, మెగా డిఎస్‌సి, అన్నా క్యాంటీన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు వస్తున్నాయని తెలిపారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహదేవ, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి..!

:- టిడిపి జిల్లా పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి రామదాసుగౌడ్

దేవనకొండ, సెప్టెంబరు 21, ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని టిడిపి జిల్లా పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి గుండ్లకొండ రామదాసుగౌడ్ అన్నారు. టిడిపి ప్రభుత్వ పాలన 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం మండల పరిధిలోని గుండ్లకొండ గ్రామంలో శనివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామదాసుగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటా తిరిగి 100రోజుల ఎన్‌డిఏ పాలన గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి పాలనపై ప్రజలు సంతృప్తికరం..

:- వందరోజుల పాలనపై ఇంటింటికి అవగాహన



**చిప్పగిరి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వందరోజులు పూర్తి అయ్యిందని దీంతో పాలన ఏ విధంగా ఉంది ఇది మంచి ప్రభుత్వం అని అధికారులు, నాయకులు చిప్పగిరిలో ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. శనివారం మండల కేంద్రమైన చిప్పగిరిలో పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్ ఆద్వర్యంలో టిడిపి నాయకులు, చిప్పగిరి ఎంపిటిసి సభ్యులు ఎల్లంటి రజని, నాయకులు జనార్ధన్ స్వామి, బోగేష్ స్వామి, పోతురాజుల రాముడు, జనసేన నాయకులు చిరంజీవి, క్లింటన్ తదితరులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పరిపాలన ఏ విధంగా ఉంది ఇది మంచి ప్రభుత్వం అని తెలియజేశారు. మాట ఇచ్చిన ప్రకారం వృద్దులు, వికలాంగులకు పించన్లు పెంచి మాట నిలబెట్టుకున్నాడన్నారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో ఆర్థిక లావాదేవీలతో రాష్ట్రం ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల సారథ్యంలో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఇలాంటి తరుణంలో రాష్ట్ర ప్రజలు కూడా మంచి ప్రభుత్వానికి సహకారం అందించి ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఇంటి మరమ్మతులకు ఆర్థిక సహాయం



**మంత్రాలయం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** గతకొద్ది రోజులక్రితం కురిసిన భారీ వరాష్లకు మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన గుడిసె లక్ష్మికిచెందిన మట్టిమిద్దె పాక్షికంగా దెబ్బతింది. మా ఇంటి మరమ్మతులకు ప్రభుత్వం ఆదుకోవాలని లబ్ది దారులు ప్రభుత్వ అధికారులకు విన్నవించగా ఇంటి మరమ్మతులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.4000 నగదు, 25 కె.జీల బియ్యం, కెజి కందిపప్పు, లీటర్ పామాయిల్ తదితర వస్తువులను శనివారం తహశిల్దార్ సల్కాపురం రవి చేతులమీదుగా లబ్దిదారులకు అందజేశారు. మండలంలో ఎక్కడైనా మట్టిమిద్దెలు దెబ్బతిన్నా అదికారుల దృష్టికి తెలియజేయాలని తహశిల్దార్ తెలిపారు. ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని ఆయన సెలవిచ్చారు. ఈ కార్యక్రమంలో డిటి రాఘవేంద్ర, విఆర్ఓ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్, హెచ్ఐవీ వ్యాధులపై అవగాహన

– ఆర్డిప్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ మాలిక్



**ఆదోనిటౌన్, సెప్టెంబర్21, ప్రభాతవార్త;** ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదామని ఆర్డిప్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ మాలిక్ అన్నారు. ఏఎఆర్‌డిఐపి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని శనివారం ఆదోనిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చేపట్టారు. మీకు తెలుసా...? హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఆర్డిప్ సంస్థ వారు చేపట్టారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ మాలిక్ మాట్లాడుతూ హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవీ ఎయిడ్స్ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్నచూపు లేకుండా ఎలా సమాజంలో కలిసి జీవించాలన్న విషయాలను వివరించారు. హెచ్ఐవీ ఎయిడ్స్, క్షయవ్యాధి సంబంధం గురించి సుఖ వ్యాధులు, చికిత్స గురించి కాండం యొక్క ఉపయోగాలను తెలియజేశారు. హెచ్ఐవీ ఎయిడ్స యాక్ట్ 2017 ఏఆర్టీ మందులు, టోల్ ఫ్రీ నంబర్ 1097 గూరించి అందరికీ తెలియజేశారు. ఎయిడ్స్ మహమ్మారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిప్ స్టాఫ్ యల్లప్ప, యుగేంద్ర దేవి, ఏఎన్ఎం అనిత, ఓఆర్‌డబ్ల్యూబి రంగన్న, బి.వెంకటేష్, ఎం.తులసి, ఓఆర్‌డబ్ల్యూ కవిత తదితరులు పాల్గొన్నారు.

## దోచుకోవడానికి వారికి ఏదీ అడ్డు రాదు

– వంగాల శివరామిరెడ్డి



**మిడుతూరు, సెప్టెంబర్21, ప్రభాతవార్త;** దోచుకోవడానికి వైకాపా నాయకులకు ఏదీ అడ్డురాదని వారికి అవినీతి ప్రధాన ఎజెండా అని తెలుగుదేశం పార్టీ నాయకులు వంగాల శివరామిరెడ్డిఅన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో వైకాపా నాయకులు అభివృద్ధి పనులు ఆపారని, అయితే వారికి అభివృద్ధి ముక్యం కాదు, జేబులు నింపుకోవడానికి ప్రాధాన్యత ఇస్తారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో అభివృద్ధి పనులపై కక్ష్య సాధింపు ఉండదన్నారు. చివరికి ఎంతో పవిత్రంగా భావించే కలియుగ వైకుంఠవాసుడు శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డును కూడా వైకాపా అపవిత్రం చేసిందన్నారు. అదేవిధంగా వెంటనే అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మరమ్మతులు, మంచాలకట్ట చెరువు కింద తలముడిపి గ్రామానికి చెందిన అధిక పొలం సాగులో ఉందని, ఆ పొలాలకు సాగునీరు సక్రమంగా అందేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని వంగాల శివరామిరెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్యను కోరారు.

## ఘనంగా ప్రపంచ శాంతి దినోత్సవ వేడుకలు

– అవోపా, వామ్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించిన సభ్యులు

**ఆదోనిటౌన్, సెప్టెంబర్21, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలో లయన్స్ క్లబ్, అవోపా, వామ్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ శాంతి దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్‌లు డాక్టర్ గోపీనాథ్, ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతియేటా సెప్టెంబర్ 21వ తేదీన ప్రపంచ శాంతి దినోత్సవంగా ప్రపంచమంతా జరుపుకుంటారన్నారు. అనేక సదస్సులు, ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు చేసి ప్రపంచంలో శాంతి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తామన్నారు. ఈ సందర్భంగా స్థానిక గట్టు ప్రభుత్వ బాలికల పాఠశాలలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థినీలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ధర్మారెడ్డి, కార్యదర్శి శ్రీనాథ్‌గుప్త, సభ్యులు వనపరాజు, అవోపా నుంచి వెంకటేశ్వర్లు, రఘు, మమతాశ్రీ, అనూష, పాఠశాల హెచ్ఎం వెంకటరమణరెడ్డి, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, ఇందిర, జయప్రద, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురైన విద్యుత్ ఫీల్డ్ అసిస్టెంట్

**మిడుతూరు, సెప్టెంబర్21, ప్రభాతవార్త;** మండలంలోని చింతలపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ ఫీల్డ్ అసిస్టెంట్ అబ్దుల్లా విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. ఒక వీధిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద సప్లై బంద్ చేసుకొని మరమ్మతులు చేయడానికి ప్రయత్నించగా విద్యుత్‌షాక్‌కు గురై కింద పడిపోయాడు. వెంటనే చికిత్స నిమిత్తం మిడుతూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసి, మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీ తొలగించడం అత్యాచారం కంటే ఉన్మాదమైన చర్య..

:- మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జైభీమ్ సాయిరాం



ఆదోని అర్బన్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీ తొలగించడం అత్యాచారం కంటే ఉన్మాదమైనటువంటి చర్య అని మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జైభీమ్ సాయిరాం, ఆదోని డివిజన్ అధ్యక్షులు బసాపురం ఎల్లప్ప, అధ్యక్షుడు నీలకంఠలు అన్నారు. ఈ సందర్భంగా శనివారం మాలమహానాడు కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీ తొలగించడం అత్యాచారం కంటే ప్రమాదకరమైన ఉన్మాద చర్య అని తెలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు తన స్వహస్తాలతో చేయడం అవమానమని అతన్ని తమ పార్టీ నుండి సస్పెండ్ చేయాలన్నారు. గౌరవప్రదమైన రాజ్యాంగ పదవిలో కొనసాగుతూ రాజ్యాంగేతర శక్తిగా చట్టాన్ని అతిక్రమించి నడుచుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. పశ్చిమ గోదావరి జిల్లా నుండి నియోజకవర్గం కాళ్ల మండలం ఏలూరు పాడు గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫోటోలను ముద్రించిన బ్యానర్లు తన స్వహస్తాలతో ఉద్దేశపూర్వకంగా తొలగించడం సంఘవిద్రోహచర్యగా భావిస్తున్నామన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన బ్యానర్ల వల్ల ఏదైన ఇబ్బంది ఉంటే సంబంధిత ప్రభుత్వాధికారుల చేత చట్టప్రకారం తొలగించాలే కానీ ఇలా ఒక ఎమ్మెల్యే వీధి రౌడీలా చట్టంపై ఏ మాత్రం గౌరవం లేకుండ ప్రవర్తించడం సరైంది కాదన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతనే కాదు భారతదేశ ఔనత్యాన్ని కించపరిచిన సంఘటనగా గుర్తించాలన్నారు. అతనిపై తగిన చర్యలు తీసుకోవాలని పశ్చిమ గోదావరి జిల్లా పోలీసులను కోరారు. రఘురామకృష్ణంరాజు తనకు టికెట్ ఇచ్చి గెలిపించినా ఏ రాజకీయ పార్టీలకు కట్టుబడి పనిచేయడని మరోసారి రుజువు అవుతుందని గతంలో వైసిపిని చేసినట్టే ఇప్పుడు టిడిపి పరువును దిగజార్చడానికి ఒక వీధి రౌడీగా మారాడన్నారు. తెదేపా అధిష్టానం ఇది గ్రహించి తమ పార్టీ ఉనికిని కాపాడుకోవాలన్నారు. దీనిపై తెలుగుదేశం పార్టీ స్పందించి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా దళిత, ప్రజాసంఘాల ఉద్యమ కార్యచరణ ఉంటుందని హెచ్చరించారు.

## ఎంపిపి నిధులతో మండలాన్ని మరింత అభివృద్ది చేస్తా

దేవనకొండ, సెప్టెంబరు 21, ప్రభాతవార్త

ఎంపిపి నిధులతో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎంపిపి లక్ష్మీదేవి భర్త లుముంబా అన్నారు. శనివారం మండల కేంద్రమైన దేవనకొండలో శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి వెళ్లే రహదారిలో లాల్ మెహిదీన్ ఇంటి నుండి కబీర్ ఇంటి వరకు వేస్తున్న సిసిరోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. రూ.10లక్షల ఎంపిపి నిధులతో సిసిరోడ్డు వేయడం జరిగిందన్నారు. ఆ కాలనీలో సిసిరోడ్డు వేయడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి కమిటీ చైర్మన్ వేణు మహారాజ్, వైసిపి మండల కోకన్వీనర్ కబీర్, వైసిపి నాయకులు చంద్రన్న, లక్ష్మీనారాయణ, శేకన్న, వీరబద్రి తదితరులు పాల్గొన్నారు.

## జనం మెచ్చిన ఇది మంచి ప్రభుత్వం..!

:- టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న

**పెద్దకడుబూరు, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే జనం మెచ్చిన ఇది మంచి ప్రభుత్వం అని టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, సీనియర్ నాయకులు కోడిగుడ్ల యేసుపులు అన్నారు. శనివారం మండల పరిధిలోని గంగులపాడు, దొడ్డిమేకల, హెచ్ మురవని గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొన్నారు. గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ వందరోజుల్లో సిఎం చంద్రబాబునాయుడు అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే ప్రజలచేత ఇది మంచి ప్రభుత్వం అని అనిపించుకున్నామని భవిష్యత్తులో కూడా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. పెంచిన పించన్లు అమలు చేయడం, అన్నాక్యాంటీన్లు పున:రుద్దరణ, భూ హక్కు టైటిల్ లీడ్‌ను రద్దు చేయడం, మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ తదితర వాటిని అమలు చేశామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత సిలిండర్లు, తల్లికి వందనం తదితర పథకాలు అమలు చేసేందుకు సిఎం చంద్రబాబు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గంగులపాడు టిడిపి నాయకులు డీలర్ సోమన్న, శివప్రసాద్, హెచ్ మురవని టిడిపి నాయకులు సత్యన్న, నరసయ్య, జయన్న, శివ, స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం

**తుగ్గలి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బొందిమడుగుల, గిరిగెట్ల గ్రామాలలో పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ ఆదేశాల మేరకు బొందిమడుగుల పంచాయతీ టిడిపి నాయకులు సర్పంచ్ గౌరవ సలహాదారుడు ఎస్ ప్రతాప్ యాదవ్, గిరిగెట్ల సర్పంచ్ గౌరవ సలహాదారుడు మధుబాబు, తెలుగు యువత మండల అధ్యక్షుడు సత్యప్రకాష్, మల్లికార్జునల ఆద్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం 100రోజుల్లో చేసిన మంచిని వివరిస్తూ ఇది మంచి ప్రభుత్వం బ్రోచర్లను ఇంటింటికి అందచేస్తూ ముందుకు సాగామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే రాష్ట్రంలో అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ 100రోజుల్లో అవ్వతాతలకు నెలకు రూ.4వేలు పెన్షన్, దివ్యాంగులకు నెలకు రూ.6వేలు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామని పేర్కొన్నారు. నిరుద్యోగుల కోసం మెగా డిఎస్‌సి ప్రకటన, అనేకమంది పేదల ఆకలి తీర్చుతున్న అన్నాక్యాంటీన్ల ఏర్పాటు జరిగిందన్నారు. రైతుల వద్ద నుండి ధాన్యం సకాలంలో కొనుగోలు చేసి ఆదుకున్నామని వరదల సమయంలో సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం అన్నివిధాల చర్యలు చేపడుతుందని వివరించారు. అందుకే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందన్నారు. బొందిమడుగులలో పంచాయతీ సెక్రటరీ రామాంజనేయులుతో పాటు సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు వీరేంద్ర, వెంకటేష్, సుంకన్న, నరేష్ నాయుడు, సురేష్, గిరిగెట్లలో పంచాయతీ సెక్రటరీ దేవేంద్ర, విఏఏ సాయినాథ్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, టిడిపి కార్యకర్తలు మదీస్, ఏకాంబరం, సతీష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి




ఆదోని, సెప్టెంబరు 21, ప్రభాతవార్త

ప్రతిఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థులు కెప్టెన్ ఎల్‌కె చిన్నప్ప, రిటైర్డ్ హెచ్ఎం, ఎస్‌టి ఆంథోని హైస్కూల్, భారత్ గ్యాస్ ప్రొపరేటర్ మల్లికార్జునలు అన్నారు. శనివారం స్థానిక ఆర్ట్స్ కళాశాలలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగంగా వైస్ ప్రిన్సిపల్ బాలస్వామి అధ్యక్షతన ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే అంటువ్యాధులు ప్రబలకుండ ఉంటాయన్నారు. వ్యాధులు ప్రబలకుండ ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థులు ర్యాలీలో పాల్గొని పరిసరాల పరిశుభ్రత గురించి స్లోగన్ చెబుతూ ప్రజలకు స్వచ్ఛత హి సేవ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు జొనాథన్ విక్లీప్, ఉమాదేవి, వెంకట్రామిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు



కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్తః

నగరంలోని వార్డుల్లో అత్యవసరమైన రహదారులు, మురుగుకాల్వల నిర్మాణం వంటి స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అధికారులను అదేశించారు. శనివారం 40వ వార్డులో కార్పొరేటర్ ఎం విక్రంసింహారెడ్డితో కలిసి విస్తృతంగా పర్యటించారు. ప్రజల నుండి దృష్టికి వచ్చిన, కార్పొరేటర్ తెలిపిన పలు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని కమిషనర్ పేర్కొన్నారు. అనంతరం కమిషనర్ సాయిబాబా గేరి, ప్రకాష్ నగర్, బంగారు పేట తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అలాగే తుంగభద్ర నది తీరాన పర్యటించి ఎస్టిపికి అనువైన ప్రదేశం ఎంపిక కోసం చర్చించారు. కార్యక్రమంలో ఆరోగ్య అధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, శానిటేషన్ సూపర్ వైజర్ నాగరాజు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ మురళీమోహన్, డిఈ నరేష్, ఏఈ దినేష్, ఎసిపి రంగస్వామి, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ షబ్రిశ్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాంపల్లికి ఎమ్మార్పీఎస్,ఎస్ వ్యవస్థాపకుడు రాక..

తుగ్గలి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త

మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో నేడు ఉదయం 10గంటలకు ఆ గ్రామ దళిత జాతి ముద్దుబిడ్డలు ఐకమత్యంతో ఏర్పాటు చేసిన (ఎమ్మార్పీఎస్,ఎస్)మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి జెండావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మార్పీఎస్,ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్,ఎస్ గౌరవ అధ్యక్షుడు జగజ్జీవన్‌రామ్‌లు పాల్గొంటున్నారని ఏపి ఎమ్మార్పీఎస్,ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ తెలిపారు. అలాగే కర్నూలు ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్,ఎస్ నాయకులు, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. దీంతో మండలంలోని మాదిగలంతా రాంపల్లిలో ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన మాదిగలకు పిలుపునిచ్చారు.

# అక్రమ రిజిస్ట్రేషన్ల.. ఆందోళనలు..!

: ప్రైమ్ ఏరియాలో ప్లాట్లకు తప్పుడు రిజిస్ట్రేషన్
: లింక్ డాక్యుమెంట్లో సర్వేనెంబర్ లేకున్నా రిజిస్ట్రేషన్‌లు
: రిజిస్ట్రేషన్ ఐజి, డిఐజి, డిఆర్ లకు ఫిర్యాదు
: పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు

**కర్నూలు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** రిజిస్ట్రేషన్ చేయాలంటే లింకు డాక్యుమెంట్ పక్కాగా ఉండాలి... కాని సదరు లింక్‌లో సర్వేనెంబర్ లేకపోయినా రిజిస్ట్రేషన్ చేసేస్తారు.. అదేమంటే ఏదో సంబంధంలేని కారణం చెబుతారు... సరే మా స్థలం ఇతరులకు చేశారు... మా స్థలాన్ని మాకు రిజిష్టర్ చేయండంటే చేయమంటూ మొండికేశారు. రోజుల తరబడి పెండింగ్లో పెట్టారు. చివరకు ఉన్నతాధికారుల ప్రమేయంతో జీపిఏ రిజిస్ట్రేషన్ చేసినా మళ్లీ క్యాన్సిల్ చేసుకోవాలని సబ్ రిజిస్టర్ ఒత్తిడి చేయడం రిజిస్ట్రేషన్ శాఖలో ఒక వింత సంఘటన. ఇలాంటి వ్యవహారం తాజాగా కల్లూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో వెలుగులోకి వచ్చింది. కోట్ల రూపాయల విలువ చేసే సదరు ప్లాట్లను బడా బాబులు, బడా అధికారులు కొన్నారు. దీంతో తెర వెనుక ఉండి తప్పుడు రిజిస్ట్రేషన్‌లకు మద్దతు తెలుపుతున్నారు.

కర్నూలు నగరంలోని నంద్యాల చెక్‌పోస్ట్ ప్రాంతంలో ఉన్న సరస్వతి నగర్ వ్యవహారం కొన్ని రోజులుగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్లలో, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఉన్నతాధికారుల కార్యాలయాల్లో నలుగుతుంది. ఆ వ్యవహారం ఈ మధ్యకాలంలో బయటకు రావడానికి గల కారణం ఏమిటి... పోలీస్ స్టేషన్లకు వెళ్లిన సెటిల్ కాకుండా తిరుగుతున్న వ్యవహారంలో ఎవరి పాత్ర ఏమిటి.. అనేది ఆసక్తికరంగా ఉంది. కల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 667-ఏ మరియు 668-బి లలో 11.58 ఎకరాల్లో 226 ప్లాట్లతో సరస్వతి నగర్ ఏర్పడింది.. ఈ సర్వే నెంబర్లలో ఐదు మంది ఓనర్‌లు ఉన్నారు. ప్రస్తుతం 668-బి సర్వే నెంబరులో వివాదం రేగింది. అందులో సరస్వతి నగర్ వెంచర్ వేసిన ఐదుగురు యజమానులలో ఒక యజమాని మాత్రమే ఇతరుల ప్రమేయం లేకుండా ప్లాట్లు అమ్ముతూ ఉన్నారనేది వివాదం. అందునా 668-బి సర్వే నెంబరులో ప్రస్తుతం ప్లాట్లు అమ్ముతున్న యజమాని అయిన ఎద్దుల భాస్కర్ రెడ్డి వారసులకు ఎలాంటి హక్కు లేదని ప్రతివాదులు ఫిర్యాదు చేశారు. బాస్కరరెడ్డికి 667-ఏ సర్వే నంబరులో మాత్రమే వాటాలున్నాయని 668-బీలో ఎలాంటి హక్కులు లేవని ప్రతివాదుల వాదన.

తాజాగా వివాదం రేగిన వైనం ఇలా ఉంది. ప్రస్తుత కల్లూరు సబ్ రిజిస్టర్ గత నెలలో 10462/24 నెంబరుతో సరస్వతి నగర్‌లోని ఒక ప్లాట్‌ను రిజిస్టర్ చేశారు. 668-బి సర్వే నెంబర్ లోని ప్లాటును రిజిస్టర్ చేయడం జరిగింది. అయితే సదరు రిజిస్ట్రేషన్‌కు గాను సమర్పించిన లింకు డాక్యుమెంటులో సర్వేనెంబర్ 668-బి లేదు. లింకు డాక్యుమెంట్‌లో 667-ఏ సర్వే నెంబర్ మాత్రమే ఉంది. దీంతో వివాదం రేగింది. లింక్ డాక్యుమెంట్‌లో 668-బీ సర్వే నెంబర్ లేకపోయినా ఎలా రిజిస్టర్ చేస్తారంట రాజేష్ గౌడ్ అనే వ్యక్తి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజి, డిఐజి, డిఆర్‌లతో పాటు ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేశారు. ఆ విషయంపై పాత డీఆర్ ఇరుపక్షాలకు నోటీసులు ఇచ్చారు. నోటీస్‌ల మేరకు ఈ నెల 20వ తేదీ విచారణ జరగాల్సి ఉంది. అయితే ఆయన బదిలీ కావడంతో ప్రస్తుతానికి విచారణ ఆగిపోయింది. కాగా ఈ వివాదం మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌కు చేరింది. అక్కడి పోలీసులు విచారించి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తులు తప్పుడు పత్రాలు కలిగి ఉన్నారని తేల్చారు. దీంతో తమ స్థలాలు అక్రమ రిజిస్ట్రేషన్లు అవుతున్నాయని భయంతో... ప్రస్తుత ఫిర్యాదిదారుడు రాజేష్ గౌడ్ ఆ స్థలానికి సంబంధించి జిపిఏ చేయించేందుకు... కల్లూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దాఖలు చేసుకున్నారు. అయితే సదరు జిపిఏ రిజిస్టర్ చేయనని సబ్ రిజిస్టర్ చెప్పడంతో మరో వివాదం జరిగింది. తాము సమర్పించిన డాక్యుమెంట్లన్నీ ఒరిజినల్ అని అందుకు సంబంధించిన విచారణ చేసుకోవచ్చని వివరించినప్పటికీ... సబ్ రిజిస్టర్ జిపిఏ రిజిస్టర్ చేయలేదు. చివరకు జిల్లా రిజిస్ట్రార్ వద్దకు వెళ్లి తమ జిపిఏ ఎందుకు రిజిస్టర్ చేయరు రాతపూర్వకంగా ఇవ్వాలని నిలదీయడంతో తప్పని పరిస్థితులలో సదరు జిపిఏ రిజిస్టర్ చేశారు. కానీ రిజిస్టర్ చేసిన తర్వాత కూడా సదరు జిపిఏ క్యాన్సిల్ చేసుకోవాలని పార్టీని సబ్ రిజిస్టర్ ఒత్తిడి చేస్తున్నట్లు ఫిర్యాదుదారులు చెబుతున్నారు.

సరస్వతీ నగర్ లోని ప్లాట్లను అమ్మడంలో ఓ పెద్ద మాఫియా పనిచేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. అయితే అందులో నిజా నిజాలు తెలియక బడాబాబులు, పెద్దపెద్ద అధికారులు అక్కడి ప్లాట్లను కొన్నారు. అక్కడ ఒకో ప్లాటు రూ.80 లక్షల నుంచి రూ. కోటి వరకు ధర ఉంటుంది. దీంతో నిజాలు తెలియక కొన్న బడాబాబులు, బడా అధికారులు అబద్దాన్ని నిజం చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. తమకు అమ్మిన తప్పుడు యజమానులనే అసలు యజమానులుగా చిత్రీకరించేందుకు తెర వెనుక చక్రం తిప్పుతున్నారు. దీంతో సబ్ రిజిస్టర్‌తో పాటు మరికొందరు అధికారులు కూడా తమకు అన్యాయం చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా 2015వ సంవత్సరం నుంచి సరస్వతి నగర్‌లో చాలా ప్లాట్లు అక్రమ రిజిస్ట్రేషన్లు చేశారని బాధితులు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. 2015లో 44 ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయ్యాయి. తర్వాత 2018లో 8 ప్లాట్లు రిజిస్టర్ అయ్యాయి. 2019లో ఆరు ప్లాట్లు.. 2022లో ఐదు ప్లాట్లు.. 2023లో రెండు ప్లాట్లు.. 2024లో తాజాగా ఒక ప్లాటు రిజిస్ట్రేషన్ అయ్యాయి. అన్ని రిజిస్ట్రేషన్లు కూడా తప్పుడు రిజిస్ట్రేషన్‌లేనని బాధితులు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఇందులో బాధితులు తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని.. అధికారులు స్పందించని పక్షంలో ధర్నాలు చేస్తామని.. రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి ఫిర్యాదు చేస్తామని చెబుతున్నారు. ఏది ఏమైనా వివాదాలు రేపుతున్న కొందరు అధికారులపై సరైన చర్యలు తీసుకొని వివాదాలు రాకుండా చూడాల్సిన బాధ్యత రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులపై ఉందని రాజకీయ నాయకులు సూచిస్తున్నారు.

# పేద ప్రజల ప్రభుత్వం టిడిపి : ఎమ్మెల్యే బివి



**నందవరం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా అనునిత్యం పేదల అభివృద్ధి కోసం ఏర్పడిన ప్రభుత్వమే టిడిపి ప్రభుత్వమని ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎమ్మెలే బివి జయనాగేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గంగవరంలో గురురాఘవేంద్ర ప్రాజెక్టు స్టేజ్-1 పంప్‌హౌస్ బటన్‌నొక్కి సాగునీరును ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా గురురాఘవేంద్ర ప్రాజెక్టు అని పేరు వినబిడితేనే స్వర్గీయ మాజీ మంత్రి బివి మోహన్‌రెడ్డి ప్రతిఒక్కరికి గుర్తుకువస్తారన్నారు. అనాడు తన తండ్రి మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిరామరావును ఒప్పించి, మెప్పించి తుంగభద్రనదికి గురురాఘవేంద్ర స్కీమ్‌లను శంఖుస్థాపన చేయించారన్నారు. అనంతరం 2004లో టిడిపి ప్రభుత్వం అధికారం కోల్పోయిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో గురురాఘవేంద్ర ప్రాజెక్టులను పూర్తిచేసిందన్నారు. అంతేకానీ మొక్క ఒకరిది అయితే దాని నుండి ఉత్పత్తి అయ్యే పండు మరోకరిది అన్నట్లుగా టిడిపి ప్రభుత్వంలో గురురాఘవేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తిచేసి గురురాఘవేంద్ర ప్రాజెక్టులు మేమే తెచ్చామన్న విధంగా గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్‌లది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా నిధులు సేకరించి ఆడియస్ కుడి కాల్వ, గురురాఘవేంద్ర ప్రాజెక్టుల దా ్వరా పూరి ్తస్థాయిలో నీరు అందించేవిధంగా బడ్జెట్ ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే సంవత ్సరం నుండి ప్రతిఒక్క రిజర్వాయర్‌కు పూర్తిస్థాయిలో నీరు అందిస్తామన్నారు. ఈకార్య క్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కనిగిరి నీలకంతప్ప, మాజీ జిల్లా జడ్పీటిసి వైస్ చైర్మన్ పుష్పావతి, జిల్లా బిసిసెల్ ఉపాధ్యక్షుడు ముగతి ఈరన ్నగౌడ్, మండల క్లస్టర్ ఇంచార్జీ ఖాశీం వలి, మండల నాయకులు గురురాజరావు, దేశాయ్, పూలచింత బండె గురుస్వామి, మండల కన్వీనర్ చిన్నరాముడు, గంగవరం, గొల్ల బసప్ప, చిన్నకొత్తిలి సత్యరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, పెద్దకొత్తిలి పెద్ద తిప్పారెడ్డి, గంగాధర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కైరవాడి వీరారెడ్డి, వీరేష్, డీలర్ బజారి, ఇబ్రహింపురం శంకరమ్మ, గుడిసి మరెప్ప, చిన్న గాలేన్న, నరసింహులు, మాచాపురం మహాబూబ్ వుశేన్, బాయిగడ్డ ఈరన్న, మురుకల చంద్రన ్న, రాయచోటి రామకృష్ణారెడ్డి, గురజాల శివారెడ్డి, నాగలదిన్నె సుధీర్‌కుమార్, మిట్టసోమాపురం వీరేష్, పెద్దకొత్తిలి శ్రీరాముడు, సోమన ్న, ఆదిశేషు, మిట్టసోమాపురం వెంకటేష్, వీరేష్, నందవరం జగదీష్, రైమాన్, నల్లంగి మల్లిగౌడ్, మాల నరసప్ప, పలు గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర జనవరులశాఖ మంత్రి మల్యాలకు రాక

**నందికొట్కూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** ఈ నెల 21న రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామనాయుడు, నియోజకవర్గం ఎమ్మేల్యే గిత్తా జయసూర్య మల్యాల ఎత్తిపోతల పథకాన్ని సంధరిస్తారని స్తానిక టిడిపి నాయకులు తెలిపారు.

## శ్రీశైలం నియోజకవర్గంలో వైసిపి క్యాడర్‌ను కాపాడుకుంటాం

- మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి
: కార్యకర్తలు, నాయకులు ఆధైర్య పడవద్దు అండగా ఉంటా



**ఆత్మకూరు, సెప్టెంబర్21, ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో వైసిపి క్యాడర్‌ను కాపాడుకుంటూ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉండే విదంగా ముందుకు వెళ్తామని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణ రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో వార్డు కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్‌లు కార్యకర్తలు సీనియర్ నాయకులతో ముఖ్య సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ శిల్పా మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలతో కలసి మెలసి రాజకీయాలు కొనసాగించే విదంగా వైసిపి పార్టీ ముందుకు వెళ్తామని అన్నారు. సార్వత్రిక ఎన్నికలో గెలుపు ఓటమిలు సర్వసాదరణమే అని వివరించారు. వైసిపి నాయకుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు అండగా నిలచి వైసిపి క్యాడర్‌ను కాపాడుకునే విదంగా రాజకీయాలు కొనసాగిస్తానని వైసిపి నాయకులకు భరోసా కల్పించారు. ఈ సమావేశంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు ఎన్ఎస్ సయ్యద్ మీర్, వార్డు కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్‌లు, బూత్ కన్వీనర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు ఉంటే ఎందుకు కలవలేదు

- ఎమ్మెల్యే ఆగ్రహం



**మిడుతూరు, సెప్టెంబర్21, ప్రభాతవార్త;** సమస్యలు ఉన్నాయని తెలుసు కదాఅలాంటప్పుడు ఇప్పుడు నేను ఆస్పత్రికి వచ్చాక వినతి పత్రం ఇవ్వడానిక్రిరయత్నిస్తున్నారు. నేను ఎమ్మెల్యేగా వచ్చాక ఒక్కసారైనా కలవాలని ఆలోచన రాలేదా అంటూ నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తలముడిపి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం సందర్శించి ప్రతి గదిని పరిశీలించారు. రోగులతో ఆస్పత్రి సేవలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సిబ్బంది ఎమ్మెమల్యేలను కలిసి సమస్యల చిట్టాను వినతి పత్రం రూపంలో ఇవ్వడానికి ప్రయత్నించగా, ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ ఇది పద్ధతేనా, సమస్య పరిష్కరించాలంటూ ఇలా పేపర్ఇస్తే ఎలా వివిధ ప్రాంతాల నుంచి అందరూ వచ్చి కలిసి సమస్యలు పరిష్కరించుకుంటున్నారు కానీ మీరు మాత్రం ఇప్పటిదాకా ఎందుకు కలవలేదని ఇది పద్ధతి కాదన్నారు. అనంతరం ఎమ్మెల్యే వైద్య సిబ్బందితో వినతి పత్రం తీసుకున్నారు.

## మొక్కజొన్న రైతులకు గుబులు

**కొత్తపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్తః** అకాలపు వర్షపు జల్లులతో మొక్కజొన్న రైతులు కోసిన మొక్కజొన్నలను అరబెట్టెందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్తపల్లి మండలంలోని ఎదురుపాడు గ్రామంలో సుమారు 20 మంది రైతులు మొక్క.జొన్న పంటను కోసి విత్తనాలు అరబెట్టారు. శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో అకస్మాత్తుగా వర్షపు జల్లులు కురువడంతో రైతులు వాటిపై పట్టలు కప్పెందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆకాశంలో మబ్బులు కమ్ముకోవడంతో విత్తనాలు పంగాస్ వస్తాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## దేవరగట్టును సందర్శించిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**హొళగుంద, సెప్టెంబరు 21, ప్రభాతవార్త** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఆలయాన్ని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సందర్శించి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాబోయే దసరా బన్ని ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం దేవరగట్టులో ఆయా ప్రాంతాలను సందర్శించి వచ్చే భక్తులకు తాగునీరు, విద్యుత్ దీపాలు వంటి సౌకర్యాలు కల్పించి భక్తులకు ఇబ్బంది లేకుండ చూడాలన్నారు. అనంతరం మండల కేంద్రమైన హొళగుందలోని ఎంపిడిఓ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కొరకు ప్రవేశపెట్టిన ఆస్పిరేషనల్ బ్లాక్ పథకంలో హొళగుంద మండలం ఎంపికవడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. ఆస్పిరేషనల్ బ్లాక్ పథకానికి సంబంధించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కేంద్రప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల కోసం ప్రవేశపెట్టిన నీతిఅయోగ్ ఆస్పిరేషనల్ పథకంలో భాగంగా మండలంలోని గర్భిణిస్త్రీల నమోదు, గర్భిణిస్త్రీలకు పౌష్టికాహారం, మధుమేహ పరీక్షలు, హైప్రెడేషన్ పరీక్షలలో ఆయా శాఖల అధికారులు పురోగతి సాధించాలన్నారు. మండలంలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెరిగేలా అధికారులు చర్యలు చేపట్టి విద్యార్థులకు మెరుగైన విద్యాభోదన అందించాలన్నారు. బడి మానుకున్న పిల్లలను బడిలో చేర్పించేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. సాయిల్ హెల్త్ కార్డు పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయల సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లిన వాల్మీకి యువకులు

**ఆదోని, సెప్టెంబరు 21, ప్రభాతవార్త** వాల్మీకి బోయల సమస్యలను వాల్మీకి యువ నాయకులు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. సెప్టెంబరు 22న జిల్లా పరిషత్ హాల్ నందు ఏపి వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి బోయల ఎస్‌టి అంశంపై రాష్ట్రస్థాయి చర్చ (వర్ ్కషాపు) సమావేశానికి రావాలని పిలుపునిచ్చారు. 15వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించిన వాల్మీకి బోయల విప్లవ బైక్ యాత్ర ఎమ్మిగనూరు నియోజకవర్గం సోమలగూడూరు గ్రామంలో మొదలై మంత్రాలయం నియోజకవర్గం, ఆదోని నియోజకవర్గం, ఆలూరు నియోజకవర్గం, పత్తికొండ, కోడుమూరు నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో, అన్ని మండలాల్లో తిరుగుతూ ఆయా మండలంలో ఉన్న పోలీస్‌స్టేషన్లలో సిఐ మరియు ఎస్‌ఐలను కలిసి వినతిపత్రాలు ఇస్తూ వాల్మీకి బోయలపై ఉన్న అక్రమ కేసులు, రౌడీషీట్ల, సస్పెక్ట్ ్స షీట్లను తీసి వేయాలని కోరుతూ బైక్ యాత్రను నిర్వహించడం జరిగింది. చివరిరోజు జిల్లా ఎస్పీ బింధుమాధవ్‌ని కలిసి పై తెలిపిన విధంగా ఆయనకు తెలియపరుస్తూ రౌడీ షీట్లను తీసివేయాలని వాల్మీకి యువ నాయకులు కోరారు. ఎస్‌పి స్పందిస్తూ వయసు పైబడిన వారిని మరియు ఏ నేరం లేకుండా కేసులో ఇరుక్కొని పోయిన అతి చిన్నవయసులో ఉన్న వారిపై, మంచి నడవడిక వున్న రౌడీషీట్లపై విచారణ చేసి అన్ని విధాలుగా న్యాయం చేస్తామని ఎస్‌పి తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ క్రాంతినాయుడు, జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్, వాల్మీకి సీనియర్ కుంపటి కృష్ణ, వాల్మీకి యువకులు మహేష్ పాల్గొన్నారు.



## నాడు రాష్ట్రమంతా అరాచకం...

- నేడు రాష్ట్రమంతా ప్రశాంతత...
- మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి
- ప్రజా సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు కృషి

**కౌతాళం, సెప్టెంబర్21, ప్రభాతవార్త;** నాడు వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్రమంతా అరాచక పాలన సాగిందని, నేడు ఎన్‌డీయే కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రమంతా ప్రశాంతత నెలకొందని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని మండలంలోని సులేకేరి గ్రామంలో చేపట్టారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో చేపట్టిన కార్యక్రమాలు, నిరుద్యోగులకు మెగా డీయస్సీ, అవ్వాతాతలకు రూ.4 వేలు పింఛన్లు, రైతులకు సంబంధించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, ఉచితంగా గ్యాస్‌లు అందించేందుకు శ్రీకారం, ఉద్యోగులకు 1వ తేదీనే వేతనాలు అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. ప్రజా సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నాడన్నారు. ప్రతిఒక్కరికీ న్యాయం చేస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో చంద్రన్న ముందుకెళ్తున్నాడన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. అంతకముందు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై కర పత్రాలను ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్-2 ఇన్‌చార్జి కర్నూలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి హెచ్.కొట్రేష్‌గౌడ్, సర్పంచ్ సోదరుడు రవి, బూత్ ఇన్‌చార్జి జి.నరసింహులు, తెలుగు తమ్ముళ్లు పక్కిరయ్య, జయప్ప, ప్రకాష్, సునీల్ రాజు, చూడి ఈరన్న, అధికారులు, జనసేన నాయకులు లక్ష్మన్న, బీజేపీ నాయకులు విష్ణువర్ధన్, రైతు సంఘం కార్యదర్శి వెంకటపతిరాజు, అడివప్పగౌడ్, మాజీ ఎంపీటీసీ సౌద్రి బసవరాజు, యువ నాయకులు సతీష్‌నాయుడు, టిప్పుసుల్తాన్, కురువ వీరేష్, రామలింగన్న, జనసేన నాయకులు రామాంజనేయులు, హోళ్ల సిద్దప్ప, పట్వాలి, లక్ష్మి గోవిందు, తిక్కయ్య, రంగస్వామి, మల్లయ్య, కరే బసన్నగౌడ్, నరసన్న, బీజేపీ నాయకులు ఈరన్న, నరేష్, హనుమంతు, మాల, వంధన్న, మహాదేవ, గ్రామ నాయకులు ఈరన్న, నాగిరెడ్డి, హనుమంతు, మల్లి సిద్ద, రసూల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నంద్యాలల్లో అత్యాదునిక క్యాంటెక్ టెక్నాలజీని ఏర్పాటు చేయండి

**నంద్యాల, సెప్టెంబరు, 21, ప్రభాతవార్తప్రతినిధి** అత్యంత వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతం నుంచి రాష్ట్రంతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు వెల్లెందుకు సామాన యరైలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందిపడు తున్నారని నంద్యాల రైల్వే స్టేషన్‌లో సెంటరు ఫర్ అడ్వాన్స్‌డు మెయిం టనెన్సు టెక్నాటజీని (అత్యాదినిక క్యాంటెక్ టెక్నాలజీ) ఏర్పాటు చేయాలని డిల్లీలోని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీవైష్ణవ్‌కు నంద్యాల యంపి బైరెడ్డి శబరి వినతి పత్రము అందించారు. ఈసందర్భముగా అమె మాట్లాడుతూ అంధ్రప్రదేశ్ విభజన నేపద్యములో మౌలిక సదుపాయాల కల్పన రాష్ట్ర రాజదానికి ఉతతగ్రంధ్రకోస్తాంధ్ర దేశంలోని ఇతర ప్రాంతాలకు రాయలసీమ నుంచి సమాన్య రైలు ప్రయాణికులు వెల్లెందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కోస్తాంధ్ర రాయలసీమ ప్రాంతాల మద్య కేంద్రముగా ఉన్న నంద్యాల రైల్వే జంక్షన్ గుంటూరు గుంతకల్లు తిరుపతి వంటి ప్రదాన కోచింగ్ డిపోలల్లో ట్రాఫిక్ బారాన్ని తగ్గించడములో వ్యూహాత్మక ప్రాముఖ్యత నంద్యాల రైల్వే స్టేషన్ ఉందన్నారు. వివిధ రైలు సేవలను నంద్యాలవరకు పొడిగించడము ద్వారా ఈ డిపోపై బారము చాలా తగ్గుతుందని వివరించారకు. రాయలసీమ నుంచి అన్ని ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటి మెరుగుపడుతుందన్నారు. రైళ్ల ప్రాదమిక నిర్వహన కోసం నంద్యాల రైల్వే జంక్షన్‌లో లేదా సమీపములోని 24కోచ్‌ల అత్యదునిక క్యాటెన్ టెక్నాలజీని ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్‌ను యంపి కోరారు. ప్రస్తుతము జరుగుతున్న గుంటూరు గుంతకల్లు డబ ్లింగ్ పనులకు అనుగుణంగాఉంటుందని కూడా అమె వివరించారు. రైలు మౌలిక సదుపాయలను గణనీయంగా పెంచుతుందని రాయలసీమ మొత్తం ప్రాంతానికి ప్రయోజనము చేకూరుతుందని వెనుక బడ్డ మా ప్రాంతానికి ఈ అదునిక టెకా ్నలజీ ఎంతో అవసరం అని మంత్రికి యంపి వివరించారు



## సంక్షోభంలోనూ సంక్షేమం అందించిన సిఎం చంద్రబాబు

**ఆదోని, సెప్టెంబరు 21, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి చ ం ద్ర బా బు నా య డు సంక్షోభంలోనూ సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగారని టిడిపి రాష్ట్ర కా ర్య ని ర్వా హ క కార్యదర్శి, మాజీ ఇంచార్ జ గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. శనివారం పట్టణంలోని జిహేశ్వర పాఠశాల ఆవరణలో ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే కార్యక్రమంలో భాగంగా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మొదటి వందరోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలచేత అనిపించుకుంటుందన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శాంత, అసిస్టెంట్ కమీషనర్ అనుపమ, జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ భూపాల్‌చౌదరి, 1వ వార్డు కౌన్సిలర్ పార్వతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కట్ చేస్తున్న మంత్రి

: మెడికల్ సీటు సాదించిన విద్యార్థులను అబినందించిన మంత్రిఫరూక్



**నంద్యాల, సెప్టెంబరు 21, ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల పట్టణ శివారుల్లో గల ఎస్డిఆర్ అకాంక్ష జూనియర్ కళాశాల నందు అత్యాదికముగా మెడికల్ సీట్లు సాదించినవిద్యార్థులకు మరియు జెఈఈ మెయిన్ మరియు అడ్వాన్స్‌లోఅత్యదిక మార్కులు ర్యాకులు సాదించిన విద్యార్థులకు ఎపి న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ ఘనంగా సన్మాని ంచారు. ఈసందర్బముగా మంత్రి మాట్లాడుతు ఎంతో కృషి పట్టుదలతో అత్యదిక అత్యదికముగా మెడికల్ సీట్లు మరియు ఇంజనీరింగ్ సీట్టు మెడికల్ జేఈఈ మెయిన్ సీట్లు సాదించిన విద్యార్థులను మంత్రి అబినందించారు. ఈకార్యక్రమంలో చైర్మన్ కొండారెడ్డికి ప్రత్యేకంగా అబినందనలు తెలిపారు.

## నార్మల్ డెలివరీలో కవలలు...

- కృతజ్ఞతలు తెలిపిన కుటుంబీకులు



**మిడుతూరు, సెప్టెంబర్21, ప్రభాతవార్త;** ప్రభుత్వ ఆస్పత్రులు అనగానే అక్కడ చికిత్సలు చేయించుకోవాలంటే గుండెలు గుబేలు మంటాయి. ఏదైనా అత్యవసరమైతే తప్పితే ప్రథమ చికిత్స కోసం ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్తారు. కానీ పల్లెటూరులాంటి మండలకేంద్రంలో దేవనూరు గ్రామానికి చెందిన జబీనా సుల్తానా అనే మహిళకు ఆడ, మగ కవల పిల్లలు జన్మించారు. తల్లిబిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారు. పల్లెటూర్లలో ఆస్పత్రికి వెళ్లాలంటే భయపడే ప్రజలు మిడుతూరు సర్వజన వైద్యశాలకు ఎంతో నమ్మకంతో ధైర్యంతో వెళ్లి చికిత్సలు, కాన్పులు చేయించుకుంటున్నారు. ఇప్పుడు గర్భిణులు, డెలివరీ అంటే సీజేరియన్ అనేది అందరికీ తెలిసిన విషయమే. ఇలాంటి పరిస్థితుల్లో నార్మల్ డెలివరీ చేయడంపై డాక్టర్‌సాయి సుధా, వైద్య సిబ్బంది ముర్తుజావలి, సూర్యం, అనురాధలకు కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే కాన్పుల కోసం బయట ప్రయివేట్ ఆస్పత్రికి వెళితే రూ.30 వేల నుంచి ఇకపైన ఎంతవరకు అయినా డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఇలాంటి ఆస్ప త్రుల్లో నార్మల్ డెలివరీ చేయడం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఉండకపోవడమే కాకుండా, పేదలకు, మధ్యతరగతి కుటుంబాలకు ఇలాంటి ఆస్పత్రులు ఒక వరంలాంటిది.

## నూతన డిఎస్‌పిని కలిసిన మంత్రాలయం సిఐ




**మంత్రాలయం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు సబ్ డివిజన్ నూతన డిఎస్‌పిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఉపే ంద్ర బాబును మంత్రాలయం సిఐపుల్లెం రామాంజులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. డిఎస్‌పిని దుశ్శాలువా, పూలబోకే సమర్పించి ఆహ్వానించారు. అనంతరం మంత్రాలయం, మాధవరం పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో శాంతిభద్రతలపై చర్చించారు. రెండు పోలీస్ స్టేషన్‌లలో పోలీసుల పనితీరును డిఎస్‌పికి వివరించారు. వీరివెంట ఎస్ఐ పరమేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## గంగులపాడు గ్రామానికి నీటి సరఫరా బంద్..!

- మోటరు కూడా చెడిపోయి గ్రామస్తులు అవస్థలు - పట్టించుకోని అధికారులు

**పెద్దకడుబూరు, సెప్టెంబరు 21, ప్రభాతవార్త** మండల పరిధిలోని గంగులపాడు గ్రామానికి వచ్చే మంచినీటి సరఫరా రెండు నెలలుగా నిలిచిపోయిందని ట్యాంకుల దిమ్మెల ద్వారా వాడుకోవడానికి వచ్చే నీరు కూడా మోటరు చెడిపోయి రావడం లేదని దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రజాప్రతినిధులు కానీ..అధికారులు కానీ..పట్టించుకోవడం లేదని గ్రామస్తులు డీలర్ సోమన్న, శివప్రసాద్, పంపయ్య, భాషాలు శనివారం విలేకర్లకు తెలిపారు. నెలల తరబడి మంచినీరు అందక గ్రామస్తులు ప్రతిరోజు నీటిని కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. కనీసం వాడుకునేందుకు బోరు నీరు కూడా దొరకడం లేదని అదికూడా మోటర్లు చెడిపోయి నెలలు కావస్తున్నా గ్రామ సర్పంచ్‌లు కానీ పంచాయతీ కార్యదర్శి కానీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఒకట్రెండురోజులు నీరు రాకపోతే ఇబ్బందులు పడే ఈ రోజుల్లో రెండు నెలలైనా నీళ్లు రాకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో..అధికారులు అర్థం చేసుకోవాలన్నారు. గ్రామంలో నీటి సమస్యపై పలుమార్లు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా మండల, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమ గ్రామానికి నీటి సరఫరా చేయించాలని, అస్థవ్యస్థంగా తయారైన పైప్‌లైన్లు, చెడిపోయిన మోటర్లకు మరమత్తులు చేయించాలని లేకపోతే గ్రామస్తులతో కలిసి ఎంపిడిఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.

